www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

సంపుటి : 31, సంచిక : 104 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | SUNDAY, 27 JULY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00



ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com


## సిద్ధాంత రాజకీయలు లేవు..

# స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తొన్నాయ్

### తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక



సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్

జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే పృత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ

- తరువాయి 2లో..

## భారీ వర్షాలతో
# పొంగుతున్న వాగులు, వంకలు

- హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
- పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం
- కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం



ఫైల్‌ఫోటోలు

2

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

**రాయ్‌పూర్, ప్రజాదర్బార్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరో మారు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటు-చేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు-సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపు నిచ్చారు. ఈ వారోత్సవాలకు ముందే ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం.

## బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### జర్నలిస్టుల పెన్షన్ 15వేలకు పెంపు

**పాట్నా, ప్రజాదర్బార్ :** అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు- తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు.

## బీహార్‌లో మరో
# దారుణ ఘటన

### అంబులెన్స్‌లో నిస్సహాయ యువతిపై అత్యాచారం



**పాట్నా, ప్రజాదర్బార్ :** అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ-3

మిగతా 2లో

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

- వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా
- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బిఆర్‌ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ప్రజదర్బార్ :** తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు

మిగతా 2లో

## బనకచర్ల పేరుతో
# చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు- చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు.

మిగతా 2లో



## డికె శివకుమార్, సిద్దరామయ్యల మధ్య
# తీవ్ర విభేదాలు

- ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక

మిగతా 2లో




## గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన
# అవసరం ఉంది

- కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది
- ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి
- సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం
- లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ
- లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో

మిగతా 4లో

ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
SUNDAY, 27 JULY 2025

(మొదటి పేజీ తరువాయిలు)

## బీహార్‌లో మరో దారుణ ఘటన

పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విఆరణ చేపట్టారు.

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ-ఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ-ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు.

## గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు.

## సిద్ధాంత రాజకీయలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్

పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

## భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు.

# విద్యార్థినితో కలసి చివరి ప్రయాణం...!



### షాద్‌నగర్‌లో తండ్రి-కూతురు రోడ్డుప్రమాదంలో మృతి

### షాద్‌నగర్‌లో హృదయ విదారక రోడ్డు ప్రమాదం

### విద్యార్థినిగా బయలుదేరిన కూతురు... మరణయాత్రగా ముగిసిన పయనం

### కుటుంబాన్ని కూర్చోబెట్టిన విషాదం

### తండ్రి-కూతురు మృతి.. కుటుంబంలో శోకఛాయలు

### అకాల మరణం పట్ల జడ్పీటీసీ రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి

**కొందుర్గు జూలై 26(ప్రజాదర్బార్):-**

షాద్‌నగర్ చౌరస్తాలో జరిగిన దుర్మార్గమైన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కూతురు ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పట్టణానికి చెందిన తండ్రి కుమార్తెను కళాశాలకు తీసుకెళుతుండగా వేగంగా వచ్చిన ఓ లారీ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న కొందుర్గు జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

"ఒక ముద్దుల కూతురిని విద్యార్థినిగా విద్యార్థి జీవితానికి పంపిస్తున్న తండ్రి.. అనూహ్యంగా ఆమెతో కలసి ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోవడం ఎంతో కష్టకరం. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఈ ప్రమాదంలో మృత్యువాత పడడం మనస్సును కలచివేస్తోంది" అని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘోరమైన ఘటనలు పునరావృతం కాకుండా వర్షాకాలంలో ప్రయాణిస్తున్న ప్రజలు అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటువంటి విషాద ఘటనల వల్ల కుటుంబాలపై ఉండే ప్రభావం ఎలాగైనా తట్టుకోలేనిదని, భగవంతుడు ఎవ్వరికి ఇలాంటి బాధలు కలగనీయకూడదని ప్రార్థించాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్-కాంగ్రెస్ బందనం నుంచి గ్రామాలను విముక్తి చేద్దాం

### స్థానిక ఎన్నికల్లో బీజేపీ కైవసం చేసుకోవాలన్న పంతంగి పిలుపు

### 'ఓటర్ల మనసు గెలవండి... మోడీ విజయం మీచేతిలో!'

### పంతంగి రాజగోపాల్ గౌడ్

### కొందుర్గులో అట్టహాసంగా జరిగిన బీజేపీ మండల కార్యశాల



**కొందుర్గు జూలై 26(ప్రజాదర్బార్):-**

రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించాలంటే కార్యకర్తలంతా ఓటర్ల మనసును గెలవాల్సిన అవసరం ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం అట్టహాసంగా నిర్వహించిన బీజేపీ మండల కార్యశాల బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో పాలన మోడీ వారసులదే కావాలని, 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. "ప్రతి ఓటరుతో సంపర్కం సాధించి, కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలను వివరిస్తూ బీజేపీ గెలుపు కోసం ఉద్యమించాలి" అని కార్యకర్తలకు సూచించారు. ప్రజల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై నమ్మకం లేదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు తీసుకొని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తలే ప్రజాప్రతినిధులుగా మారాలి:**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య మాట్లాడుతూ... గ్రామాల్లో మోడీ ప్రభావం పెరిగిపోతోందని, దీన్ని మరింత మదించి ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మోసాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

**రాజకీయ లోపాలతో రాష్ట్రానికి నష్టం:**

మరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్లక్ష్యం చేస్తూ ఏడాదిన్నర కాలంగా ప్రజలకు పట్టం లేకుండా పరిపాలన కొనసాగిస్తోందని విమర్శించారు. గ్రామీణ పాలన క్షీణించిన ఈ కాలంలో బీజేపీని ఎగబెట్టేందుకు యువత ముందుకు రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షత వహించగా, మండల ప్రభారి మచ్చ సుధాకర్ రావు, ఇంచార్జి బల్వంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈసరి సత్యనారాయణ, కందుకముల లక్ష్మయ్య గౌడ్, బోయ శంకర్, కొమరబండ శ్రీశైలం, గుండేటి శివారెడ్డి, బోయ అశోక్, పసుపుల ప్రశాంత్, నేమూరి విష్ణువర్ధన్ రెడ్డి, చెక్కల చెన్నయ్య, కేట్ నరసింహులు, చంద్రశేఖర్ చారి, రఘునాథ్ రెడ్డి, గోపాల్, చెక్కల శ్రీనివాస్, శివరాములు గౌడ్, బోయ శ్రీశైలం, సురేష్, మల్లేష్, ఎర్ర రవి, గడ్డమీది రవి, యాదయ్య, మధు, లింగం, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యశాల ద్వారా బీజేపీ స్థానిక స్థాయిలో తన శక్తిని చాటిందని, రాబోయే ఎన్నికల్లో ఓటమి అన్నదే తెలియకుండా గెలుపుపై దృష్టి సారించాలని కార్యకర్తలు నిశ్చయించుకున్నారు.

# షాద్ నగర్ చౌరస్తా రోడ్డు ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది

### మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తండ్రి, కూతుళ్ళ ఘటనపై విచారం వ్యక్తం చేసిన మాజీ జెడ్పిటిసి



**షాద్ నగర్ 26 జులై (ప్రజాదర్బార్):-**

ఒక్క క్షణం మన జీవితంలో పెను విషాదాన్ని మిగులుస్తుందని తెలుస్తుంది. రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు, అందులోను వర్షాకాలం భారీ వాహనాలు వస్తుంటాయని ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉంటూ ప్రయాణం చేయాలని కేశంపేట మాజీ జెడ్పిటిసీ సభ్యురాలు, జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం షాద్ నగర్ పట్టణం చౌరస్తా వద్ద బైక్ మీద వెళ్తున్న మచ్చేందర్ కూతురు మైత్రి లను లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం పట్ల మీడియా ద్వారా విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మైత్రి మరణం మమ్మల్ని తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. ఈ విధంగా ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల రెండు నిండు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన సంఘటన అని అన్నారు. ఎన్నో ఆశయాలతో ఉన్న కూతురు మైత్రి, తల్లిదండ్రుల యొక్క ఆశలపై ఈ ప్రమాదం కుటుంబంలో విశాదాన్ని నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న, పెద్ద వాహనాలు అని తేడా లేకుండా డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు వర్షాకాలంలో నిదానంగా నడుపుతూ, క్షేమంగా ఇంటికి చేరేలా ఉండాలని కోరారు. ముఖ్యంగా భారీ వాహనదారులు తగు జాగ్రత్తగా ఉంటూ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని సూచించారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే జడ్సీతో కలిసి కొత్త ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జిల కొరకు స్థల పరిశీలన





**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**

నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కెపీహెచ్బీ, ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలు చేపట్టామన్నారు. అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడంలో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి స్థలం పరిశీలించారు. అనంతరం కూకట్పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు, జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కూకట్పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు. పండాల సతీష్ గౌడ్, ఎస్సీ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డిఈ శంకర్, ఏఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకోం

**- జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**

కూకట్పల్లిలోని వివిధ ప్రాంతాలను హౌసింగ్ బోర్డ్ అధికారులు వేలం వేయడంలో భాగంగా కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సౌలభ్యంతో దేవాలయాలకు, పాఠశాల కొరకు ,ఆట స్థలాల కొరకు , 10% స్థలాన్ని కేటాయిస్తూ ఆనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈడబ్ల్యూఎస్, ఎల్జీ, ఎంఐజీ, హెచ్ఐజీలుగా వివిధ కేటగిరీల్లో ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు ఇన్స్టాల్మెంట్ లో అలాట్మెంట్ చేశారు, ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారని ఇది దారుణం , హౌసింగ్ బోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతో ప్రజలకు అలాట్మెంట్ చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నామన్నారు . ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ డెవలప్మెంట్ కొరకు వాడాలని , ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని , కైలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది అట్టి దారుణం జరిగినచో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ ,అంజి , సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కుంజా సూర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**ములుగు, జులై 26(ప్రజాదర్బార్):**

రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య జన్మదినం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో సూర్యతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రత్యేకంగా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంలో ఉన్నత స్థాయికి ఎదగాలని,తల్లికి తగ్గ తనయుడిగా ప్రజా సేవలో ఉత్సాహంగా పాల్గొని జనాదరణ పొంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### కోగురి పురుషోత్తం రెడ్డి హెచ్చరిక

### విద్యుత్ స్తంభాలు, మాన్‌హెూల్స్, పాత గోడల నుంచి దూరంగా ఉండాలని విజ్ఞప్తి

**కొందుర్గు జూలై 26(ప్రజాదర్బార్):-**

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మాజీ సర్పంచ్, పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోవురి పురుషోత్తం రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం అనేది ప్రకృతిలో ఆశీర్వాదమైన కాలం అయినప్పటికీ, అదే కాలం కొన్ని ప్రమాదాలకు మార్గం కూడా అవుతోంది అని పురుషోత్తం రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం చూపకుండా కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి అని సూచించారు.

**వారు ఇచ్చిన హెచ్చరికలు క్రింది విధంగా ఉన్నాయి:**

రోడ్లపై ఉన్న కరెంట్ స్తంభాలు, తడిగా ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గర కావద్దు. నీటిలో కరుగిపోయిన మ్యాన్ హెూల్స్, డ్రైనేజీ మూతలు కనిపించకపోవచ్చు కాబట్టి, నడుస్తున్న సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నీటితో నిండిపోయిన చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు వాటివద్దకు వెళ్లడం ప్రమాదకరం. గ్రామీణ ప్రాంతాల్లో విష సర్పాలు దాగి ఉండే అవకాశం ఉంది. వ్యవసాయ పనుల్లో పాల్గొంటున్న వారు పాదరక్షణలు తప్పక వాడాలి. పాత నిర్మాణాలు (పాత ఇళ్లు, గోడలు) వర్షంలో కూలిపోవచ్చు. అలాంటి ప్రదేశాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు తీసుకోవాలి. అత్యవసర అవసరాలు లేని పక్షంలో బయటకి వెళ్లకుండా ఉండటం మంచిదని తెలిపారు. ఇటువంటి సూచనలను పాటించడం ద్వారా మనమూ, మన కుటుంబ సభ్యులూ సురక్షితంగా ఉండగలమని, ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్పందించాలని కోరారు. "జీవితానికి ముందు ఏ పనీ కాదు. అప్రమత్తతే రక్షణ" అనే సందేశంతో ప్రజలకు ఈ హెచ్చరికను జారీ చేసిన పురుషోత్తం రెడ్డి, ప్రతి ఒక్కరికి వర్ష భద్రతపై అవగాహన పెంపొందాలని, ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేయాలని కోరారు.

ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
SUNDAY, 27 JULY 2025

సంపాదకీయం

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన దానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

# బరితెగింపు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఔన్నత్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నాడు

## కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండలం





**హుజురాబాద్ /ఇల్లందకుంట ప్రతినిధి, జులై 26 (ప్రజా దర్బార్):**

ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పాడి కౌశిక్ రెడ్డి, ముఖ్యమంత్రి పట్ల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే తీరు రోజురోజుకు పాతాళానికి దిగజారుతోందని హుజురాబాద్ ఔన్నత్యాన్ని తన వ్యవహార శైలితో భాష తీరుతో బరితెగింపు వేషాలతో నవ్వుల పాలు చేస్తున్నాడని నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రుల మీద ఇలాంటి అనుచిత వ్యాఖ్యల్ని చేయడమంటే ఇది ముమ్మాటికి కేసీఆర్ కుటుంబమే పాడి కౌశిక్ రెడ్డితో ఈ రకమైనటువంటి వ్యాఖ్యలను చేపిస్తున్నట్టుగా మేము భావిస్తా ఉన్నాం. ఎందుకంటే గత పాలకులు బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ 10 ఏళ్లలో చేయని అభివృద్ధి, గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసాన్ని నేడు 18 నెలల్లోనే చక్కదిద్ది అనేక సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల మెప్పు పొందడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు వరుసలో ఉండడం చూసి ఓర్వలేక కేసీఆర్ మరియు కేసీఆర్ కుటుంబమే పాడి కౌశిక్ రెడ్డితో ఇలాంటి అవాస్తవ సత్య దూరమైనటువంటి వ్యాఖ్యల్ని చేపిస్తున్నారు. పాడి కౌశిక్ రెడ్డికి మేము ఒక్కటే హెచ్చరిస్తున్నాం. ఎవరి మెప్పు కోసమో ప్రజా నాయకుల మీద ప్రజా ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రివర్గం మీద అవాక్కులు చవాక్కులు పేలితే చూస్తూ ఊరుకోమని, పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలు నిరూపించకపోతే ఏ గ్రామంలో తిరగనివ్వమని భౌతిక దాడులు కూడా వెనుకాడమని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. పాడి కౌశిక్ రెడ్డి గత చరిత్ర అంతా అత్యంత నీచపు చరిత్ర ఈరోజు పెద్దోళ్ల మీద మాట్లాడి పెద్ద గొంతు వేసుకొని మాట్లాడితే నేను పెద్దోడిని అయిపోతాననే ఊహాలో తేలి ఆడుతున్నటు వంటి పాడి కౌశిక్ రెడ్డి నీ నోరు, నీ ఒళ్ళు అదుపులో పెట్టుకొని నువ్వు ఒక మనిషివని గుర్తుంచు కొని నువ్వు అన్నం తిన్నట్టు మాట్లాడమని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ, ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమకారుల మీద రాళ్లు రువ్విన తెలంగాణ ద్రోహి కౌశిక్ రెడ్డికి కేసీఆర్ పెద్దపీట వేసి ఉద్యమకారులను అవహేళన చేసి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే హుజురాబాద్ లో రౌడీయిజంతో, బెదిరింపులతో అధికార దుర్వినియోగం చేసి అక్రమ వసూళ్లకు పాల్పడి కేటీఆర్ బర్త్డేలకు టిఆర్ఎస్ పార్టీ మీటింగ్లకు బ్లాక్మెయిలింగ్ తో వసూలు చేసినటువంటి నీచపు చరిత్ర కౌశిక్ రెడ్డి, కౌశిక్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు, అధికారులు అంటే గౌరవం లేదు, హుజరాబాద్ ప్రజలంటే గౌరవం లేదు, అందరి మీద ఇష్టారాజ్యంగా నోరు పారేసుకోవడం నోటికి వచ్చింది మాట్లాడడం వార్తలకు ఎక్కడం రాక్షసానందం పొందడం వాడి కౌశిక్ రెడ్డికి వెన్నతొ పెట్టిన విద్య, ఈ రకంగా ఇష్టారాజ్యంగా వాస్తవ దూరమైనటువంటి మాటలు మా ప్రభుత్వం మీద గాని, ముఖ్యమంత్రి మీద గాని, మాట్లాడితే తగిన గుణపాఠం చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ సైనికులు సిద్ధంగా ఉన్నారని భౌతిక దాడులకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో: – మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, కనుమల్ల రామకృష్ణ,కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్ , బుర్ర రమేష్ ,కారింగుల రాజేందర్, గైకోటి రాజు, మ్యాడద తిరుపతిరెడ్డి, బోగం సాయి, గురుకుంట్ల స్వామి, గూడెపు ఓదెలు, మీసా రాజయ్య, జిల్లెల్ల సందీప్ రెడ్డి, కుమారస్వామి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, మారపల్లి వంశీ, పుట్ట రాజు, ఆకినపల్లి వెంకటేష్, రావుల రాజబాబు, పైడిపల్లి వెంకటేష్, రామకృష్ణ, గణేష్, బిజిగిరి శ్రీకాంత్, బండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధ అమరవీరులకు నివాళులు అర్పించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జులై 26: ప్రజా దర్బార్ ప్రతినిధి :**

కార్గిల్ విజయ దివస్ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఈరోజు ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు: "దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని,వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు. దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు." భారత భూభాగం నుండి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ పేరుమీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి , మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటున్నాం అన్నారు. పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పెయి గారు తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు.ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని వారి యొక్క తెగువను ఆదర్శంగా తీసుకొని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్నా శత్రు దేశాలంటీకి ఒక హెచ్చరికను జారీ చేసాం అని అన్నారు. 2014 నుండి బిజెపి అధికారంలో వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి,బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు ఆనాడు కార్గిల్ యుద్ధంలో మన సైనికుల త్యాగాలు మరువలేదు. " ఆక్రమిత పాకిస్తాన్ %ూఉజ% ని భారత్ స్వాధీనం చేసుకోవడమే మన లక్ష్యం అన్నారు.



ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మన రియల్ హీరోస్ అయినా భారత సైనికులను తలుచుకుంటూ వారికీ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తాళ్లపెల్లి-గూడెం మధ్య లారీ బోల్తా

■ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు ■ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి డిమాండ్



**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం తాళ్లపెల్లి-గూడెం మధ్యగల రహదారిలో శనివారం (జూలై 26, 2025) ఉదయం లారీ బోల్తా పడటంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన తాళ్లపెల్లి, గాలిపెల్లి, ఇల్లంతకుంట ఎక్స్ రోడ్డు నుండి బెజ్జంకి మండలం గూడెం బేగంపేట్ వెళ్లే మార్గంలో చోటు చేసుకుంది. లారీ బోల్తా పడటంతో డ్రైవర్‌కు కాలు విరిగినట్లు సమాచారం. ఈ రహదారి అధ్వాన్నంగా ఉండటంపై తెలంగాణ రైతుకూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బామండ్ల రవీందర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత నాలుగు–ఐదు సంవత్సరాలుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం డిమాండ్ చేస్తున్నప్పటికీ, కేవలం మట్టి పోసి కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మట్టి పోసినప్పటికీ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ మార్గంలో కూలీలు, రైతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుంటారని, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి, హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బామండ్ల రవీందర్ డిమాండ్ చేశారు. తాళ్లపెల్లి-గూడెం మధ్య సగం వేసి వదిలేసిన తారు రోడ్డు పనులను కూడా పూర్తి చేసి, పేద ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు జరిగిన ప్రమాదం ఒక పెద్ద ప్రమాదం తప్పిందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





# సాహిత్య సమరాల సవ్యసాచి దాశరథి



**నిజామాబాద్ జూలై 26 ప్రజాదర్బార్ ప్రతినిధి:**

ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య జీవితంలో పోరాటం సాహిత్యం సమాంతరంగా సాగాయని గ్రంథాలలో ఆయన ఆయన సాహిత్య సమరాల సవ్యసాచిలా విజయాలు సాధించాడని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి తెలంగాణ సాహిత్యకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని సాహిత్య అకాడమీ సమావేశం మందిరంలో జరిగిన దాశరథి సాహితీ సప్తాహం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో "బ్యారక్ నెంబర్ 8" కవితను వినిపించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలంగాణ చరిత్రకారుడు విమర్శకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి లు ఘనపురం దేవేందర్ ను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, కారం శంకర్, డాక్టర్ సుంకరి రమేశ్, పోతన జ్యోతి, శరణ్య, సోమశిల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి లీడర్ రాజకీయ శిక్షణ తరగతులు

**– పాల్గొన్న తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా**

**– యువత, మహిళలు, బహుజనులను రాజకీయాల్లో ప్రోత్సహించేందుకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "లీడర్" రాజకీయ శిక్షణ తరగతుల నిర్వహణ**



**షాద్ నగర్ 26 జులై (ప్రజాదర్బార్):-**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ఉపన్యాసంతో శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ శిక్షణ తరగతుల్లో పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ప్రజాప్రతినిధుల విధులు, బాధ్యతలు, రాజ్యాంగంలో ఏయే అంశాలను పొందుపరిచారు. ప్రజలకు సేవతో ప్రజలకు చేరువ కావాలంటే నాయకుడు వ్యవహరించాల్సిన తీరు సహా అన్ని రకాల శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు బాలాజీ ఉదయ్, పాండు నాయక్, శ్రీను నాయక్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరం

**– మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**

**– వర్షాకాలంలో వాహనాలు నడిపే వారు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**షాద్ నగర్ 26 జులై (ప్రజాదర్బార్):-**

షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరమని, మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ విచారం వ్యక్తం చేశారు. కూతురుని కళాశాలకు పంపేందుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ తరహా ఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోవద్దని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన తండ్రి,కూతురు ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా వాహనాలను నెమ్మదిగా నడపాలని కోరారు.

# సూర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ సొసైటీ నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జులై 26 (ప్రజాదర్బార్) :**

ములుగు జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ గార్డెన్ లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తనయుడు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ & వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కుంజా సూర్య జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ & వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఆలుగొండ రమేష్, ప్రధాన కార్యదర్శి చల్లగురుగుల రాజువర్ధన్, కోశాధికారి ఎనగందుల కొమురయ్య, ఉపాధ్యక్షుడు చుంచు రమేష్, సభ్యులు గంధ్రత్ జయకర్,ధర్మతేజ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
SUNDAY, 27 JULY 2025

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్



**వెల్దండ జూలై 26 (ప్రజాదర్బార్:)**

మండల పరిధిలోని పోతే పల్లి గ్రామానికి చెందిన బోయినిపల్లి గోపమ్మ అనారోగ్యం తో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మార్కెట్ ఛైర్మెన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మృతు రాలి కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతి తెలిపారు.సంజీవ్ కుమార్ సమకూర్చిన 5 వేల రూపాయలను మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంక టమ్మ మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్య నారాయణ బుచ్చయ్య గౌడ్ కుమ్మరి అల్లాజీ,పెద్ద సైదయ్య గణపతి,యాదగిరి, సత్యనారాయణ,వెంకటయ్య,అక్కి తిరుపతి, కృష్ణయ్య,అక్కి శ్రీను మహేష్,అక్కి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణ ఫ్లెక్సీ చించేసిన దుండగులు

రాష్ట్ర అధ్యక్షులు పర్యటన సందర్భంగా ఘటన చోటు



**షాద్ నగర్ 26 జులై (ప్రజాదర్బార్):-**

తిమ్మాపూర్ లో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ఫ్లెక్సీలు చించేసిన దుండగులు. శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు షాద్ నగర్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పూర్తిగా చించివేశారు. దీనిపై బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్





**మరిపెడ ప్రజా దర్బార్ జూలై 26 :-**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతని, అందరూ వారి నివాసాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ విప్ రామ్ చంద్రు నాయక్ కోరారు. శ్రమదానం కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక కార్యకర్తలతో పాటు కలిసి పారిశుధ్య పనులను ఎమ్మెల్యే నిర్వహించారు.స్వయంగా చీపుర్లు పట్టి మరిపెడ బస్టాండ్ ఆవరణంలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. చేతబట్టి కలుపు మొక్కలు తొలగించి చెత్తను టబ్లోకి ఎత్తి మున్సిపల్ ట్రాక్టర్ల వద్దకు చేర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం మండల వ్యాప్తంగా లేదా ప్రతిరోజు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అన్ని బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. నేటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ క్లియర్ చేసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో టాయిలెట్ల నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పరిస రాల పరిశుభ్రతతో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాల న్నారు. ఈ పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి మాజీ సర్పంచి పానుగోత్ రామ్ లాల్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ శ్రీ పాల్ రెడ్డి మానుకోట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ నాయక్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు నరేష్ గంధసిరి వెంకన్న గంధసిరి వేణు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ గెలుపు కోసం కష్టపడ్డది ఎవరో అధిష్టానానికి తెలుసు..

## వారికే సముచిత స్థానం

**తొర్రూరు ఏఎంసి, పిఎసిఎస్ చైర్మన్లు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కాకిరాల హరి ప్రసాద్‌రావు**

**మాజీ మంత్రి జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) జులై 26 (ప్రజాదర్బార్):**

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసేది ఎవరు ఫోటోలకు పూజలు ఇచ్చేది ఎవరు..? అని అధిష్టానానికి తెలుసని ఎవరికి ఎలాంటి స్థానం కల్పించాలో అధిష్టానం ఆలోచించి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికే సముచిత స్థానం కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులు తెలిపారని ఏఎంసి చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు లు తెలిపారు. శనివారం హైదరాబాదులోని జానారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న విషయాలు, పార్టీ వ్యతిరేకులుగా ఉన్నవారికి నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపీట వేస్తూ పార్టీ కోసం కష్టపడ్డ వారిని పట్టించుకోవడం లేదా అనే విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో అధికార పార్టీ నాయకుల పక్షాన ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీలో చేర్చుకొని పార్టీ గెలుపుకు ఎమ్మెల్యే అభ్యర్థిని 40 వేల ఓట్లు మెజారిటీకి పైగా గెలిపించిన వారిని పక్కన పెట్టి వ్యతిరేకులను పార్టీలో చేర్చుకొని వారికి పెద్ద పీట వేయడం సరికాదు పార్టీ కోసం కష్టపడ్డ వారిని విస్మరించడం సరికాదని నియోజకవర్గ ఇన్చార్జికి చెప్పినందుకు నాకే వ్యతిరేకంగా మాట్లాడుతావా అని అధికారిక కార్యక్రమాలకు సైతం పిలవకుండా అవమాన పరుస్తున్న విషయాల గురించి మరియు మాతో తిరుగుతున్న కొంతమందిని సస్పెండ్ చేసిన విషయంపై కొట్లాటలకు వెళ్లకుండా పార్టీ అధిష్టానానికి తెలియజేసిన అందరిని కలవడం జరుగుతుందని పార్టీ కోసం కష్టపడ్డ వారు ఎవరో అధిష్టానానికి తెలుసని వారికి సముచితస్థానం కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం లాంటిదని ఇందులోకి ఎందరో వస్తూ ఉంటారు పోతూ ఉంటారని విర్రవీగిన వారు ఎందరో మట్టి కొట్టుకుపోయారని... కాంగ్రెస్ పార్టీలో అనిగిమనిగి ఉన్నవారే కాంగ్రెస్ పార్టీ నిజమైన నాయకులని ఎన్నడూ వారిని అధిష్టానం మరిచిపోదని మీ స్థానం మీకే ఉంటుందని అధిష్టానం హామీ ఇచ్చిందని తెలిపారు. ఇకనైనా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొత్త వారిని పార్టీలో చేర్చుకోగానే వాతావరణ పెట్టడం కాకుండా ఎవరికి ఏ స్థానం కల్పించాలో అలాంటి స్థానాలు కల్పిస్తూ అందరిని ఒకేలాగా చూసేలా తన తీరు మార్చుకోవాలని లేని యెడల ముందు ఉన్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు నష్టం వటిల్లే ప్రమాదం ఉందని అందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పునాదులు వేసేలా మారితే బాగుంటుందని అన్నారు. అధిష్టాన నాయకులను పార్టీ సీనియర్ నాయకులను కలుస్తున్న వారిలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండలం మాజీ అధ్యక్షులు మెరుగు మల్లేశం తదితరులు ఉన్నారు.

# చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు తక్షణమే ఆమోదింప చేయాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) జులై 26 (ప్రజాదర్బార్):**

**ఐద్వా తొరూరు మండల అధ్యక్షురాలు బొల్లం మమత**

**ఐద్వా జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి.**

చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు తక్షణమే ఆమోదింప చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల అధ్యక్షురాలు బొల్లం మమత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం తొరూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొల్లం మమత మాట్లాడుతూ వృద్ధులకు వితంతు వులకు వికలాంగులకు వెంటనే పెన్షన్ మంజూరి చేయాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్య సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని.. మహిళలపై అత్యాచారాలు జరిగితే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలకు అనుగుణంగా మరోసారి తప్పు చేసేందుకు భయపడేలా కఠినంగా శిక్షించాలని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జులై 28 జిల్లా కేంద్రంలోని పెరుమానుల జగన్నాథం భవనంలో ఐద్వా 2వ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# టాటా సంస్థ ఆధ్వర్యంలో పటాన్ చెరు ఐటిఐలో నూతన కోర్సులు

**అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వ ఐటిఐలు**

**ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు**

**క్యాంపస్ ప్లేస్మెంట్**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**






**పటాన్ చెరు/రామచంద్రాపురం, జూలై 26, (ప్రజాదర్బార్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దనుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించడంతోపాటు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని పటాన్ చెరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ తో పాటు ఏటీసీ లో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఆయా పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఐటిఐతో పాటు ఏటీసీ సెంటర్లు శిక్షణ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటిఐ, ఏటీసీ సెంటర్లలో శిక్షణ అందించడం ద్వారా వారిని నిపుణులైన ఉద్యోగులుగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు. టాటా సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా 42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల అడుగుల విస్తీర్ణంలో ఆధునిక యంత్ర సామాగ్రితో శిక్షణ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు టాటా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్, అడ్వాన్స్ సిఎంసి మిషన్, ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్, ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్, వడ్డువేరు ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాల్లో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు. ప్రతి సంవత్సరం పైన పేర్కొన 6 కోర్సుల్లో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు. ఐటిఐతో పాటు ఇప్పటికే పటాన్ చెరు పటంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవితకు బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక నుండి ప్రతి సంవత్సరం టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐటిఐ ప్రాంగణంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని.. అతి త్వరలో ప్రతి సమస్యను పరిష్కరించి రాష్ట్రంలోని ఆదర్శ ఐటిఐగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, టీజీఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వీర మల్లేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ అల్లునికి అరుదైన గౌరవం

**హైదరాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షునిగా యోగేష్ రెడ్డి**




**నిర్మల్, జులై 26 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**

రాష్ట్ర రాజధానిలో నిర్మల్ వాసికి అరుదైన గౌరవం దక్కింది. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామానికి చెందిన వంగ చిన్నారెడ్డి కూతురుని వివాహం చేసుకున్నారు. యోగేశ్వర్ రెడ్డి వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రోటరీ క్లబ్ చంగే మేకర్స్ అసోసియేషన్కు యోగేశ్వర్ రెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఈ కమిటీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. తనకు అరుదైన గౌరవం దక్కేందుకు సహకరించిన చంగే మేకర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన యోగేశ్వర్ రెడ్డికి నిర్మల్‌కు వంగ రవీందర్ రెడ్డితో పాటు పలువురు నేతలు, కాంట్రాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించిన జిల్లా జడ్పీ మాజీ కో- ఆప్షన్ సభ్యులు





**అలంపూర్ నియోజకవర్గం జూలై 26 ( ప్రజా దర్బార్):**

అలంపూర్ నియోజకవర్గం, రాజోలి మండల కేంద్రంలోని కొత్త రాజోలి పెద్దమ్మ గుడి కాలనీవాసులు గత కొన్ని సంవత్సరాల నుండి తమ కాలనీకి గ్యాస్ సిలిండర్ వాహనము రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ప్రతి నెల తమ కాలి గ్యాస్ సిలిండర్లు భుజాన మోసుకొని మెయిన్ రోడ్డు కు చేరుకొని గ్యాస్ సిలిండర్ వాహనం కోసం ఎదురుచూపులు ఉండేవి. వాహనం రాగానే వృద్ధులు, మహిళలు, నిండు గ్యాస్ సిలిండర్లు తమ భుజాలపై మోసుకొని తమ ఇండ్లకు అతి కష్టంగా చేరుకొనేవారు. ఈ విషయంపై గ్రామ పెద్దలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోలేదని కొత్త రాజోలి పెద్దమ్మ గుడి కాలనీవాసులు వాపోయారు. ఈ విషయంపై స్థానిక జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు ఎమ్ డి నిషాక్ కు శనివారం తమ సమస్యను గూర్చి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన జిల్లా జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి నిషాక్ సంబంధిత గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ వారితో చరవాణి ద్వారా మాట్లాడి, కొత్త రాజోలిలోని పెద్దమ్మ గుడి కాలనీకి గ్యాస్ సిలిండర్ వాహనము వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. తమ సమస్యను వెంటనే పరిష్కరించిన .. ఎండి నిషాక్ ను మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వారిని కాలనీవాసులు సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న లాలాపేట వాగు

**లాలాపేట నుండి కొండుర్గు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**



**షాద్ నగర్ 26 జులై (ప్రజాదర్బార్):-**

కొందుర్గు మండలం లాలాపేట గ్రామ వాగు పొంగి పొర్లుతుంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగు నిండుకుండలా పొంగుతుంది. లాలాపేట నుండి కొందుర్గు షాద్ నగర్ ప్రాంతాలకు రావడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగు పొంగడంతో బ్రిడ్జ్ పై నుండి వర్షపు నీరు పోవడంతో స్కూలుకు వెళ్లడానికి విద్యార్థులు వాగు దాటడానికి భయపడుతున్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి బ్రిడ్జ్ నిర్మించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
SUNDAY,
27 JULY 2025

## ఉరి వేసుకుని బాలిక ఆత్మహత్య

**బెల్లంపల్లి తాండూర్, జూలై26(ప్రజాదర్బార్)**
తాండూరు మండలం బెజ్జాల గ్రామంలో మానసిక స్థితి సరిగా లేని 16 ఏళ్ల బాలిక వెంకటలక్ష్మి శుక్రవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన బెజ్జల గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న మాదారం ఎస్సై సౌజన్య తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నారాయణపురం పిఎస్‌ను సందర్శించిన రాచకొండ సిపి



**నారాయణపురం జులై 26 (ప్రజాదర్బార్)**
నారాయణపురం మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ సందర్శించి పోలీస్ స్టేషన్లో ఉన్న మౌలిక వసతుల గురించి తెలుసుకొని,పోలీస్ స్టేషన్ లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలని వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సిపి వెంట ఎస్ఐ జగన్ సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్ మాతృ మూర్తికి నివాళులు అర్పించిన జిల్లెల్ల రాములు




**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూలై 26**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి బాదావత్ శాంతమ్మ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు శనివారం కలెక్టర్ స్వంత గ్రామం వరంగల్ జిల్లా సూరారం గ్రామానికి వెళ్లి కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి, వారి మాతృమూర్తి బాదావత్ శాంతమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో కార్యక్రమంలో జిల్లెల్ల దేవాలయ కమిటీ చైర్మన్ కొమ్మ గోని రవిగౌడ్ నాయకులు పడకంటి వెంకటేష్, పులిజ్వల చంద్రకాంత్, ఎముక మహేష్,దున్న సురేష్, శ్రీశైలం, నవీన్ తదితరులు ఉన్నారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన రాచకొండ సిపి





**చౌటుప్పల్ జులై 26 (ప్రజాదర్బార్)**
హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 పై శనివారం తెల్లవారుజామున కైతాపురం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు పోలీసు అధికారులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఘటన స్థలాన్ని రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ పరిశీలించి ప్రమాదం జరిగిన తీరు, గాయపడిన వారి పరిస్థితి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.సిపి వెంట ట్రాఫిక్ డీసీపీ మనోహర్, చౌటుప్పల్ ఏసిపి,సిఐ,ఎస్ ఐ తదితరులున్నారు.

## ఐ.వి.ఎఫ్‌తో సులభంగా సంతానం : డాక్టర్ అర్చన

**నిజామాబాద్ జూలై 26, ప్రజా దర్బార్ ప్రతినిధి:**
నగరంలోని ద్వారక్ నగర్ గల పినాకిల్ ఫర్టిలిటీ హాస్పిటల్లో ప్రపంచ ఐవీఎఫ్ డే' కార్యక్ర మాన్ని శు క్రవారం నిర్వహించడం జరిగింది. సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు డా.అర్చన వివరాలు తెలుపుతూ సంతాన లేమితో బాధపడుతున్న మహిళలు సులభ చికిత్సా విధానమైన ఐవీఎఫ్ తో సులభంగా గర్భం దాల్చవచ్చని ఆమె తెలిపారు. ఇలాంటి వారికి నార్మల్ డెలివరీ కూడా చేయొచ్చని పేర్కొన్నారు.




# పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**హుజరాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, జులై 26( ప్రజా దర్బార్):**
జమ్మికుంట పట్టణ & మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అలాగే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని కోటి & సుంకరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర మంత్రుల ఫోన్ ట్రాప్ చేస్తున్నాడని క్యాబినెట్ మీటింగ్ జరగకుండా ఢిల్లీలో పంచాయతీ జరుగుతుందని ఆధారాలు లేని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులను కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడని తన ఆరోపణలు ఎంత మాత్రం నిజం లేదు కౌశిక్ రెడ్డి పేపర్లలో టీవీలలో హైలెట్ కావడం కోసమే ఇలాంటి పదాలను వాడుతున్నాడని తెలంగాణ






రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉన్న ఈ రాష్ట్రంలో పాడి కౌశిక్ రెడ్డి ఒక్కడే ఎంత చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు 118 మంది శాసన సభ్యులందరు ఎంతో హుందాగా ఉంటున్నారు. కేవలం కౌశిక్ రెడ్డి ఒక్కడే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు .ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా కేవలం కేసీఆర్ కుటుంబానికి బానిసగా బతుకు తున్నాడని ఈ ప్రాంతంలో ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు పట్టించుకుంటూ ఇన్చార్జి మంత్రి కోటాలో వచ్చే నిధులను ఈ ప్రాంత అభి వృద్ధికి కృషి చేస్తుంటే గెలిసిన ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని మరిచిపోయి కేవలం ఆర్భాటాలకు ప్రెస్సులు ఐలెట్ కావడం కోసం పేపర్లో రావడం కోసం పాకులాడుతున్నాడు ముఖ్యమంత్రి పైన & మంత్రుల పైన మా కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వాక్యాలు చేస్తే ఈ ప్రాంతంలో మేము తిరగనియ్యమని సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి . మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న పొన్నగంటి మల్లయ్య. గూడెపు సారంగపాణి. మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్ పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. కుతాడి రాజన్న. రవి కంటి రాజు. సీనియర్ కాంగ్రెస్కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి మండ అశోక్ ఆడెపు కిరణ్ పాతకాల అనిల్ లింగారావు ఎండి సలీం పిడుగు భాగ్య లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ . కమలాకర్ సుధాకర్ కోరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దొగ్గల భాస్కర్ అశోక్ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తత గ్రామం రాళ్ళపేటలో పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టల ప్రదర్శన కార్యక్రమం

**తంగళ్లపల్లి, జులై 26, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో దత్తత గ్రామం రాళ్ళపేటలో పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డా. యం. సంపత్ కుమార్ (వ్యవసాయ విస్తరణ విభాగం), శ్రీమతి యశస్విని (ప్లాంట్ పాథాలజీ విభాగం) శ్రీమతి. అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి మరియు %ూజుూ% చివరి సంవత్సరం విద్యార్థులు %=%. ఛత్రపతి , %వీ%. శ్రావ్య పాల్గొన్నారు. పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నియంత్రణకు పసుపు రంగు జిగురు అట్టల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ జిగురు అట్టలు పత్తి పంటను దెబ్బతీసే తెల్ల దోమలు, తామర పురుగులు, ఇతర రసం పీల్చు పురుగులని ఆకర్షించి పట్టుకునేలా రూపొందించబడ్డాయని వివరించారు. ఇది రసాయనిక మందులపై ఆధారపడకుండానే పురుగులను నియంత్రించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.వీటి వాడకం వల్ల పురుగు మందుల పిచికారీ తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చు అని తెలిపారు.




ఎకరానికి 10 చొప్పున అమరిస్తే తెల్ల దోమలు ఆకర్షించబడి జిగురుకు అంటుకుని చనిపోతాయి అని తెలిపారు. విద్యార్థులు రైతుల పొలాల్లో పసుపు రంగు జిగురు అట్టలను ఎలా అమర్చాలో ప్రదర్శన ద్వారా చూపించి, వాటిని సరైన ఎత్తులో, పంట మధ్యలో ఎలా ఏర్పాటుచేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళపేట గ్రామానికి చెందిన రైతులు ఉత్సాహంగా పాల్గొని, కొత్త పద్ధతులను తెలుసుకున్నారు.

# ఘనంగా కార్గిల్ విజయ దివాస్





**మరిపెడ ప్రజా దర్బార్ జులై 26 :-**
కార్గిల్ దివాస్ కార్యక్రమం మరిపెడ మున్సిపాలిటీ లో కార్గిల్ స్థూపం దగ్గర అమరవీర జవాన్లు కోసం శనివారం కార్గిల్ దివాస్ కార్గిల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. భారత సైన్యం పాకిస్తాన్ పై సాధించిన విజయాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తారు. ఆ కార్గిల్ దివాస్ అనేది ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకునే ఒక ముఖ్యమైన రోజు. 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిన విజయాన్ని ఈ రోజున స్మరించుకుంటారు. ఈ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులర్పించడానికి, వారి త్యాగాలను గౌరవించడానికి ఈ కార్యక్రమంనిర్వహిస్తారు. కశ్మీర్ కొండల్లో కార్గిల్ విజయ్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే, కార్గిల్ యుద్ధం గురించి, భారత సైన్యం యొక్క తెగువ గురించి, త్యాగాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి మాజీ సర్పంచి పానుగోత్ రామ్ లాల్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐల మల్లు కాంట్రాక్టర్ అఫ్జల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్ నల్లు శ్రీకాంత్ రెడ్డి శ్రీ పాల్ రెడ్డి అల్వాల ఉపేందర్ మానుకోట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జరుపుల గంధసిరి అంబరీష మే%శీ%చుఅశోక్ విజయ నాయక్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు నరేష్ గంధసిరి వెంకన్న గంధసిరి వేణు రమేష్ లింగయ్య నాయక్ సుధాకర్ హుస్సేన్ నాయక్ పాఠశాల విద్యార్థులు తదితరులు ఘనంగా నివాళు లర్పించారు.




## అభివృద్ధికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదు

ప్రతిపక్షాలకు ముధోల్ ఎమ్మెల్యే హెచ్చరిక

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, జూలై 26(ప్రజా దర్బార్):**
అభివృద్ధి విషయం లో భంగం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ప్రతిపక్షాలకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హెచ్చరించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని, రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.. సిరాల గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లను శనివారం ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయలే తప్ప అభివృద్ధి విషయం లో అందరు కలిసి కట్టుగా ఉండాలన్నారు. పార్టీ లకు అతీతంగా అర్హులందరికీ ఇండ్లు ఇప్పిస్తానని, పేదలకు అన్యాయం చేస్తానంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.అభివృద్ధి విషయం లో అడ్డంకులు సృష్టించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పారిశుద్ధ పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్



**మెట్పల్లి జూలై 26 శనివారం (ప్రజాదర్బార్)**
శ్రావణమాసం ప్రారంభమైనందున మెట్పల్లి పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం త్రిశక్తి దేవాలయం కృష్ణ మందిరం కాశి బాగ్ హనుమాన్ దేవాలయం వద్ద చేపట్టిన పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ తోగిటి మోహన్. పర్యవేక్షించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభమైనందున దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవాలయ పరిసర ప్రాంతాల్లోని పిచ్చి చెట్లను గడ్డిని తొలగించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ టీ మోహన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ముజీబ్ విష్ణు ఎండి నిజాం అశోక్ నరేష్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మర్వెల్లికి కాశీ జగద్గురువు మర్వెల్లికి వివిధ పీఠాధిపతుల రాక

**ప్రజాదర్బార్, జూలై 26 (వట్ పల్లి)**
మండలంలోని మర్వెల్లి గ్రామానికి కాశీ జగద్గురు అప్పగారితో పాటు పీఠాధిపతులు రానున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ శివ శరణ్ ఒక ప్రకటనలో తెలి పారు. కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం కాశీ జగద్గురువు రావడం జరుగుతుందని మొదట శ్రీ పంచలింగ మహాదేవుని దర్శనం చేసుకొని అక్కడ నుండి గురువర్యులను ర్యాలీగా పట్లోళ్ల సంగమేశ్వర్ స్వగృహమునకు తీసుకెళ్లి అక్కడ సేదతీరడం జరుగుతుందని తర్వాత రోజు అనగా ఆదివారం శివ పార్వతుల ఫంక్షన్ హాల్లో ఉదయం 8:00 గంటల నుండి పదిగంటల వరకు సామూహిక ఇష్టలింగ పూజ సుమారు 400 నుండి 500 మందితో జరుగుతుందని గ్రామంలో ఉన్న లింగాయత్ లు అందరూ లింగధారణ చేసుకొని పదకొండు గంటల వరకు రాగలరని నూతనంగా లింగధారణ చేసుకునే వారికీ లింగధారణ చేయడం జరుగుతుందని అనంతరం కాశీ జగద్గురు వారి పాదాపూజా కార్యక్రమం, అనంతరం అప్పాగార్లు ప్రవచనం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కెడ్ అప్పగారు, బిచ్కుంద సోమాయప్ప , కౌలాస్ మల్లికార్జున అప్ప,బర్ధిపూర్ అప్ప,గట్టు మల్లన్న అప్ప పాల్గొని వారి యొక్క ప్రవచనాలు తెలుపడం జరుగుతుందని కావున గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జగద్గురు మరియు అప్పాగార్ల ఆశీస్సులు అందుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ పట్లోల శివ శరణ్ మాట్లాడుతూ తెలియజేశారు.



## భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షలు



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**
పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కేసులాపూర్ అనుమానాలయంలో 50 మంది భక్తులు అర్థ మండల దీక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటల నుండి అర్చకులు శిరీష్ శర్మ, శ్రీనివాస శర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అనంతరం దీక్షపరులకు మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దీక్ష పరులు భక్తులు పాల్గొన్నారు.

# సమాజానికి నర్సుల సేవలు వెలకట్టలేనివి

మహిళా దక్షతా సమితి స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నాలుగో బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు స్నాతకోత్సవం



**హైదరాబాద్, జూలై 26 (ప్రజా దర్బార్) :**
నర్సులే సమాజానికి అదృశ్య శక్తులని, సమాజానికి వారి సేవలు వెలకట్టలేనివి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మహిళా దక్షతా సమితి(ఎండీఎస్) విద్యా సంస్థలు, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుంచి బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రుల నాలుగో స్నాతకోత్సవం నగరంలో ఘనంగా నిర్వహించినట్లు ఎండీఎస్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేవలం డిగ్రీలు తీసుకోవడమే కాదు, సాధికారతతో కూడిన మహిళలుగా ఈ సమాజానికి చికిత్స చేయడానికి అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. మరో అతిథి ఆర్‌జీవీఆర్‌ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ ఐపిఎస్ మాట్లాడుతూ నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం కాదని, అదో దైవకార్యం లాంటిదన్నారు. విశిష్ట అతిథులుగా వసుధ ఫార్మా కెమ్ లిమిటెడ్ సీఎండీ మంతెన వెంకట రామరాజు, సజ్జన్ కుమార్ గోయెంకా, డాక్టర్ మహేష్ తపాడియా, సుభాష్ గోయెంకాజీ, ఎండీఎస్ ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి, సుమన్, విమలా భద్రుకా, మున్నా జెగెతియ, శారదా గుప్తా, జయా బహేతి, షీలా సొంతాలియా, అనిత్ అగర్వాల్, లక్ష్మి కుమార, రాజశ్రీ జైన్, జ్ఞానవతి షరాఫ్, డాక్టర్ ఆకాష్ అగర్వాల్, లలిత్ కుమార్ అగర్వాల్, శ్యాం సుందర్ ముందాడ, శకుంతల పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిఎల్, శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించిన ఆమనగల్ టిఆర్ఎస్ నాయకులు



**ఆమనగల్ ప్రతినిధి జూలై 26 ప్రజా దర్బార్.**
రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి టిఆర్ఎస్ నాయకులు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఆమనగల్ టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు కార్యక్రమం మున్సిపాలిటీ నాయకులు ప త్య నాయక్ నాయక్ మైనార్టీ ఖలీల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆమనగల్ బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు బాణసంచా పేల్చి ఆనందోత్సవాలతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు పంచిపెట్టారు ఆయన చేసిన సేవలు తలకొండపల్లి మండలంలో కార్యకర్తలకు ప్రజలకు సేవలు చేశారని ఆపదలో ఉన్నవారికి తన వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని టిఆర్ఎస్ నాయకులు ఆయనను కొనియాడారు పుష్పగుచ్చాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు పండుగ వేడుకల్లో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాజీ సర్పంచులు ఫస్త్యానాయక్ మాజీ ఎంపీటీసీ పంతు నాయక్ గుత్తి బాలస్వామి వెంకటేష్ శివకుమార్ పరమేష్ ఎస్సీ సెల్ వెంకటయ్య శెట్టి పెల్లి కళాకారుడు భీమయ్య రమేష్ దేవేందర్ రాము ముఖ్య కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు

# కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు ఘన నివాళి

-ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్లో 533 మంది అమర వీర జవాన్ల పేర్లతో 8.5 అడుగుల స్మారక చిహ్నం



**హైదరాబాద్, జూలై 26 (ప్రజా దర్బార్) :**
కార్గిల్ అమర వీరుల త్యాగాలను మర్చిపోవద్దని, ఇవి భావి భారత పౌరులైన విద్యార్థులలో ప్రేరణ తేవాలని హిమాయత్ నగర్ లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన ఆకాంక్షించారు. శనివారం స్కూల్ ఆవరణలో 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. 533 మంది అమర వీర జవాన్ల పేర్లతో 8.5 అడుగుల అమరవీరుల స్మారక చిహ్నం ప్రధానాకర్షణగా నిలిచింది. అమరవీరుల స్మారక చిహ్నానికి డైరెక్టర్ ప్రార్థన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం యొక్క ర్యాంకులు, చిహ్నాలను ప్రదర్శించారు. కరెస్పాండెంట్ కట్ట ప్రభాకర్ రావు, డీన్ రామానుజుల, ప్రిన్సిపల్స్ రేఖరావు, ఫాతిమా ఖాజిమ్, కళ్యాణ్, బండారు యోగితా, సాబేరా ఫాతిమా, ఇతర 8 పాఠశాలల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేసిన పూర్వ విద్యార్థులు



**దండేపల్లి, జూలై 26 (ప్రజా దర్బార్) :**
దండేపల్లి మండలం తాళ్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2005 – 06 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రూ. 65 వేల విలువగల ఆర్వో వాటర్ ప్లాంట్ ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా ఎదైనా చేయాలనే సంకల్పంతో ఆర్వో ప్లాంట్ అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా మాత్రమే పేదరికం నిర్మూలన సాధ్యం

సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పని తీరు ప్రశంసించిన బీసి, రవాణా శాఖ మంత్రి

రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ లైన్ తరగతులను ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట, జూలై-26, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
విద్య ద్వారా మాత్రమే పేదరికంను నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. మాడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే మ్యాథ్స్, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం రుచిగా వండి వడ్డించాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ చొరువతో ప్రత్యేకంగా ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా అభినందించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి విద్య ద్వారా మాత్రమే పేదరికం తగ్గిపోతుందని బలంగా విశ్వసిస్తూ పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో కూడా విద్యార్థులు కొంత సమయం చదువు కోసం వెచ్చించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ మంచి కళాశాలలో చేసేందుకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం బాగా చదువుకుంటేనే జీవితం బాగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాలలో మోటర్ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా, అవసరమైన 1.5 హెచ్.పి మోటర్ , ఇతర అవసరాలకు, మరమ్మతులకు, సమస్యలు పరిష్కారానికి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం దివ్యాంగుల ఆర్థిక పునరావాసం క్రింద డి.భాగ్యలక్ష్మి , ఇల్లంతకుంట బ్యాంగిల్ స్టోర్స్ కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 నాన్ బ్యాంకింగ్ 100% సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేసి చెక్ అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రసాయన శాస్త్రంలో వై.కాలేషా వలికి పీహెచ్ డీ



**పటాన్ చెరు, జూలై 26, (ప్రజాదర్బార్):**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై, కాలేషా వలి డాక్టరేట్ కు అర్హత సాధించారు. కొత్త కార్బోనిక్ అన్హైడ్రేస్ ఇన్హిబిటర్లుగా స్పైరోసైక్లిక్ సల్ఫోనామైడ్లు, అజైండోల్ హైడ్రాక్సామిక్ ఆమ్లాల యొక్క కేంద్రీకృత లైబ్రరీ డిజైన్, సంశ్లేషణ, లక్షణం, జీవ అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా వయోజన జనాభాలో దాదాపు ఆరు శాతం మందిని ప్రభావితం చేసే న్యూరోపతిక్ నొప్పి, అనేక చికిత్సా మార్గాలు అందుబాటులో ఉన్నప్పటికీ, ఒక ప్రధాన చికిత్సా సవాలుగా మిగిలిపోయినట్టు తెలియజేశారు. డాక్టర్ కాలేషా పరిశోధన కార్బోనిక్ అన్హైడ్రేస్ (CA) నిరోధంపై దృష్టి పెడుతుందన్నారు. ఇది నొప్పి అవగాహనతో సంబంధం ఉన్న నాడీ మార్గాలను మాడ్యులేట్ చేయడానికి ఒక కొత్త వ్యూహంగా అభివర్ణించారు. కాలేషా బృందం 52 కొత్త స్పైరోసైక్లిక్ సల్ఫోనామైడ్ ఆధారిత సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషణ చేసిందని తెలిపారు. ఇది CA II and hCA VII-ఐసోఫామ్‌లకు వ్యతిరేకంగా అసాధారణమైన నిరోధక చర్యను ప్రదర్శించాయన్నారు. ముఖ్యంగా, సంశ్లేషణ చేసిన రెండు సమ్మేళనాలు (6d and 6l) ప్రీక్లినికల్ మోడళ్లలో ప్రామాణిక ఔషధ అసిటాజోలమైడ్ తో పోలిస్తే ఉన్నతమైన నొప్పి క్షీణత, దీర్ఘకాలిక సామర్థ్యాన్ని ప్రదర్శించాయని తెలిపారు. డాక్టర్ కాలేషా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జూనియర్ అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ప్రారంభం

## ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు





**అలంపూర్ నియోజకవర్గ , జూలై 26 (ప్రజా దర్బార్):**
జోగులంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ విద్య క్రీడా ప్రాగణం నందు శనివారం తెలంగాణ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర జూనియర్ అంతర్ జిల్లా బాస్కెట్బాల్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభిస్తూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాస్కెట్బాల్ టోర్నమెంట్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని , ఎమ్మెల్యే విజయుడు క్రీడాకారులకు మనోధైర్యం తెలుపుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపు వైపు అడుగులు వేయాలని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ వారు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పులకుర్తి గౌతమ్ రెడ్డి , రామచందర్ రెడ్డి , ఆర్ శ్రీధర్ రెడ్డి ,తెలంగాణ బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, మాక్సూద్ బీన్ అహ్మద్ జాకీర్ , తెలంగాణ బాస్కెట్బాల్ అసోసియేషన్ చైర్మన్, ఏ. వృద్ధిశ్వర్ రెడ్డి , తెలంగాణ బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, గోగుల ప్రకాశ్ రెడ్డి, గోగుల కవ స్ట్రక్షన్, హైదరాబాద్, సంకాపురం రాముడు, మాజీ సింగల్ సింగిల్ విండో అధ్యక్షులు అయిజ, గాండ్ల నాగప్ప జ్ఞాపకార్థం – శ్రీ ఎస్ జి మల్లికార్జున్, అప్ప ఫౌండేషన్ ఐజ, డాక్టర్ అశోక్ , సన్రైజ్ హాస్పిటల్ ఐజ, మతి డాక్టర్ దయాసాగరి వెంకటేష్ వై ఎస్ ఎస్ చిల్డ్రన్ హాస్పిటల్, ఆర్ యుగంధర్ రెడ్డి , శ్రీరామ ఫర్టిలైజర్ & పెస్టిసైడ్ ఐజ, శ్రీమతి పద్మాకర్ సాయి మహేశ్వరి ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ ఐజ, మాల నరసింహులు మాజీ వైస్ చైర్మన్, ఐజ మున్సిపాలిటీ, తదితరులు పాల్గొన్నారు.








# తండ్రి కూతురు ఇద్దరు ప్రాణాలను కోల్పోవడం హృదయాన్ని కలిసివేసింది

లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు రాంబల్ నాయక్

ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం

వర్షాకాలం వాహనాలను జాగ్రత్తగా నడపండి... మీ కుటుంబాలు మీ పైనే ఆధారపడి ఉంటుంది



**షాద్ నగర్ 26 జులై (ప్రజాదర్బార్):-**
ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని కూతురు కోరిక, తన కూతురిని బాగా చదివించి అత్యున్నతమైన స్థానంలో చూడాలని ఆ తండ్రి ఆశ ఒక లారీ రూపంలో ప్రాణాలు కోల్పోయి ఇద్దరు దుర్మరణం పాలవడం చాలా దురదృష్టకరమైన సంఘటనని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ అన్నారు. తండ్రి కూతురు మరణించిన వార్త విషయం నన్ను చాలా దిగ్భ్రాంతికి గురిచేసి నా హృదయాన్ని కలిచి వేసిందని వారు తెలిపారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించి తండ్రి కూతుర్ల ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతగా వాహనాలు నడపాలని, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్

ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు



**బోనకల్ జూలై 26 ప్రజా దర్బార్ న్యూస్**
మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ తోట జన ప్రియ కుమార్ & ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రేమ కుమార్‌లి ఈ సందర్భంగా కిషోర్ కుమార్ & రామ కోటేశ్వరరావు గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఇల్లు నిర్మించాలని సంకల్పంతో చిరునోముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిమ్మ తోట నవ్య & రఘు ఇంటి కి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇది చాలా శుభ పరిణామం చాలా ఆనందంగా కూడా ఉంది ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతంటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ఈనాడు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ ఏ ఒక్కరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ సుస్థిరమైన పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని మీ అందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసయ్య శాస్త్రి . శ్రీనివాస రావు.నరసింహారావు. వెంకటేశ్వర్లు. తుంబురీ వెంకటేశ్వర్లు హౌసింగ్ డి.ఈ ఏ. ఈ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలను సరళీకరణ చేయండి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**మరిపెడ ప్రజా దర్బార్ జూలై 26 :-**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో సంక్లిష్టమైన నిబంధనలతో పేదలు ఇబ్బందుల గురవుతున్నారని వెంటనే నిబంధనలు సరలీకరించి పేదలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ని, సిపిఐ నాయకత్వం కలిసి ఇటీవల కురవి లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన రామచంద్రనాయక్‌ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను, బ్యాగును అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లలో కఠిన తరమైన నిబంధనలతో ఇబ్బందులకు గురవుతున్న లబ్ధిదారుల గురించి వినతి పత్రాన్ని అందజేసి రెండవ విడతలో నిబంధనలను సరళీకరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎక్కువ మందికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ , జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**చిట్యాల జూలై 26 (ప్రజా దర్బార్)**
బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, నకరికల్లు అసెంబ్లీ ఇంచార్జ్ మొగులయ్య పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహలింగం, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్,మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్,బిజెపి జిల్లా కార్యదర్శి,బొడిగ అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరెళ్ళ శ్రీను, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, మురళి, కంభంపాటి సతీష్, పాలకూరి వెంకటేష్, తీగల శివ తదితరులు పాల్గొన్నారు.

### వాహనదారులు రోడ్డు భద్రత

# నియమాలు పాటించాలి

**ఎస్ఐ అజ్మీరా రమేష్**

**కొండ మల్లేపల్లి పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వాహనదారులకు అవగాహన కల్పించిన పోలీసులు**





**దేవరకొండ (కొండ మల్లేపల్లి), జూలై 26, (ప్రజాదర్బార్):** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కొండ మల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శనివారం కొండ మల్లేపల్లి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 20 వాహనాలను పట్టుకున్నారు. అనంతరం వారందరికీ రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించి, జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజ్మీరా రమేష్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు అన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా మోటార్ వెహికల్ నిబంధనను పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు వాహన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం పనికిరాదని అన్నారు. ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక మంది ప్రయాణికులను ఎక్కించొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు.

# ఈ దారిన నడిచేది ఎలా...!





**పెంచికల్ పేట్,ప్రజాదర్బార్ (27జులై ):** పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామ పంచాయతీ జైహింద్ పూర్ నుంచి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు కురుస్తున్న వర్షాలకు అధ్వానంగా మారింది. ప్రయాణం నరక ప్రాయంగా ఉందని గ్రామస్థులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఈ రోడ్డు మార్గం నరకప్రయాణంగా మారిందనీ, అత్యవసర పరిస్థితుల్లో కూడా అంతే సంగతి దయచేసి అధికారులు ప్రజప్రతినిధులు స్పందించి రోడ్డు మరమత్తులు చేయగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

### ఈ గ్రామాలకు

# నేటికీ బస్సు సౌకర్యం లేదు



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (27జులై ):** పెంచికల్ పేట్ మండలం లోని మొర్లిగూడ, జిల్లెడ గ్రామాలు నేటికీ బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . ఆ గ్రామాలకు వెళ్లాలంటే 10 కి.మీ కొండ ఎక్కి దిగాలి. అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి అత్యవసర పరిస్థితుల్లో ఎడ్ల బండ్లే శరణ్యం, ఆ గ్రామాల ప్రజలు కాలినడకనే ప్రయాణం సాగిస్తున్నారు.తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

### మర్పల్లి ఐటిఐ కళాశాలలో రెండవ దశ

# దరఖాస్తులు జూలై 31 వరకు చేసుకోవాలి

**మర్పల్లి ఐటిఐ ప్రిన్సిపల్. చంద్రశేఖర రావు**




**మర్పల్లి జూలై 26. ప్రజా దర్బార్.** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో గల ఐటిఐ కళాశాలలో చేరే విద్యార్థులు జూలై 31వ తేదీ. 2025 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మర్పల్లి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర రావు ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. మర్పల్లి ఐటిఐ కళాశాలలో ఫిట్టర్, ఎలక్ట్రిషన్ కోర్సులతోపాటు నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో సిఎన్సి మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్, పర్చువల్ అనలైసిస్ అండ్ డిజైనర్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఆగస్టు ఒకటవ తేదీ 2025 నాటికి 14 సంవత్సరాల నుండి ఉండాలని, గరిష్ఠ వయోపరిమితి లేదని అన్నారు, ఆసక్తిగల విద్యార్థులు వెబ్సైట్, %https. Iti. Teelangana. Gov. In%. ద్వారా ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మర్పల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని, లేదా 7993556773, 9642538333, 9440701769, 04014 01828. అనే సెల్ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఎసిబి వలకు చిక్కిన పెద్ద చేప

**2లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండేడ్‌గా దొరికిన రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

**అవినీతికి అడ్డాగా మారిన డిసి ఛాంబర్**

**పదుల సంఖ్యలో ఫిర్యాధులు వచ్చాయి**

**సమయం కోసం వేచి చూసి పట్టుకున్నాం**

**హైదరాబాద్ సిటీ రేంజ్ ఎసిబి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి**







రాజేంద్రనగర్ జూలై 26(ప్రజాదర్బార్) రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు.సర్కిల్ పరిధిలోని,ఓ హెూటల్ యజమాని వద్ద తమ హెూటల్ లో కుళ్ళిన ఆహారం ఉందని, హెూటల్ నిర్వహణ సరిగ్గా లేదని దుర్గందంగా ఉందని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నావని హెూటల్ నిర్వాహకుడిని బెదిరించారు.మీ హెూటల్ వద్దకు రావద్దంటే రూ.5 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసాడు.దింతో హెూటల్ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఎసిబి అధికారులు పథకం ప్రకారం, ఫిర్యాదు దారునితో, రూ. 2 లక్షలు డిసి రవికుమార్ కు ఇచ్చేందుకు ప్లాన్ వేశారు. శుక్రవారం సాయంత్రం జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం లోని డిప్యూటీ కమిషనర్ ఛాంబర్‌లో రవికుమార్ రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని హైదరాబాద్ సిటీ రేంజ్ ఎసిబి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.అనంతరం సర్కిల్ కార్యాలయంతో పాటు తన కారులో కూడా తనిఖీలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డిసి రవికుమార్ అవినీతికి పాల్పడుతున్నాడని తన పై పదుల సంఖ్యలో ఫిర్యాధులు వచ్చాయని, సమయం కోసం వేచిచూసి పట్టుకున్నామని అన్నారు.కొంత మంది మీడియా వ్యక్తులను అడ్డు పెట్టుకుని కమిషనర్ హెూటల్ యజమానినీ బెదిరించి రూ.5 లక్షలు డిమాండ్ చేయడం జరిగిందని రవికుమార్ తమకు తెలియజేయడం జరిగిందన్నారు. వనస్థలిపురంలోని తన నివాసంలో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలుస్తుంది.కేసు నమోదు చేసిన ఎసిబి అధికారులు, విచారణ అనంతరం రిమాండ్ కు తరలిస్తామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచ దం జరుగు తుందన్నారు.

**టౌన్ ప్లానింగ్ అధికారి పరుగో పరుగు**

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఎసిబి రైడ్స్ జరిగే అవకాశం ఉందన్న విషయం తనకు ముందే సమాచారం అందడంతో టౌన్ ప్లానింగ్ అధికారి ఆగమేఘాలమీద పరుగులు పెట్టి ఎసిబి అధికారులకు చిక్కకుండా తప్పించు కున్నాడని బహిరంగ చర్చలు జరిగాయి.తనకు కూడా ఇందులో పోత్తు ఉందని సర్కిల్ అధికారులు సిబ్బంది చర్చికోవడం గమన్వారం.

**అక్రమాలు అంటే సర్కిల్ అధికారులకు పండగే**

సర్కిల్ పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగినా డిసి రవికుమార్ అక్కడ వాలిపోయి పరిశీలించి,ఫోటోలను తన సేల్ ఫోన్ క్యామెరాలో బంధించి టౌన్ ప్లానింగ్ అధికారులకు సమాచారం ఇస్తాడు.లేదా ఇద్దరు ఒకే వాహనంలో అక్రమ కట్టడం వద్దకు చేరుకుని యాజనులను బెదిరించి లక్షలో డబ్బులను డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే,నోటీసులను జారీ చేస్తారు, అప్పుడు స్పందించకుంటే తమ ఆస్తులను జప్తు చేస్తున్నారని సర్కిల్ ప్రజలు అంటున్నారు.

**ఆమ్యామ్యాలకు అలవాటు పడి**

ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో గతంలో అక్రమ షెడ్ల నిర్మాణం జోరుగా జరుగుతున్నాయని వాటికి నోటీసులను ఇవ్వకుండానే అధికారులు కూల్చి వేసారు.కూల్చిన చోటే మళ్ళీ నిర్మాణాలు జరుపుతుంటే అటు వైపు తొంగి చూడడం లేదని, స్థానికులు అంటున్నారు. ఆమ్యాన్యాలు తీసుకొని అటువైపు కన్నెత్తి కూడా అధికారులు చూడడం లేదని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అన్ని విభాగాల్లో ఇదే తంతు**

రెవిన్యూ, ఇంజ నీరింగ్,బర్త్ అండ్ డెత్, అకౌంట్స్, శాని టేషన్, సెక్షన్లల్లో అవినీతి మితిమిరి పోతుందని ఆరోపణలు వెల్లు వేత్తుతున్నాయి.విటన్నిటిలో పనిచేస్తున్న వారిని బదిలీలు చేపట్టి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

**షాడో -డిసి పోయిందే మంచిది**

సర్కిల్ కార్యాలయంలో అన్ని శాఖల్లో పనిచేస్తున్న కింది స్థాయి అధికారులతో పాటు ఔట్ సోర్సింగ్ సిబ్బంది వరకు అందరిని పట్టి పిడిస్తూ,వల్గర్ గా మాట్లాడే వాడని, ఏఎంసిని సైతం వేధించే వాడని తెలిసింది. ఇలా వేదించడం తో గతంలో సర్కిల్ కార్యాలయం ముందు,అన్ని శాఖల అధికారులు సిబ్బంది పేద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ డిసి రవికుమార్ డౌన్ డౌన్ అంటు నినాదాలు చేసారు.

**మూడేళ్లుగా ఇక్కడే తిష్ట**

ప్రభుత్వ అధికారి ఒక చోట పనిచేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం,మూడేళ్లు ఒకే చోట ఉండాలి, గత నేల జూన్ 10న, గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా రవికుమార్‌కు పదోన్నతి లభించింది.బదిలీ పై వెళ్ళాల్సిన ఈయన ఇక్కడే కొనసాగడం గమన్వారం.

**ఎసిబి దాడులు జరిగినా తీరు మారని వైనం**

గతంలో ఇదే కార్యాలయంలో పనిచేసిన పలువురు అధికారులు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు.అయిన అధికారుల తీరు మార్చుకోలేదు.

**పదుల కొద్ది అక్రమ నిర్మాణాలు**

సర్కిల్ పరిధిలో ఎటు చూసినా అక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతూనే ఉంది.అక్రమ షెడ్ల నిర్మాణాలు కూడా జోరుగా సాగుతున్నాయి. కొన్నిటిని అధికారులు సీజ్ చేశారు.తీరా చూస్తే యధావిధిగా పనులు మాత్రం అలాగే జరుగుతున్నాయి. లంచాలకు అలవాటు పడి కేవలం నోటీసులతో భయపెడుతూ అందిన కాడికి దండుకుంటూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని ఆరోపణలు మెండుగా ఉన్నాయి.తూతూ మంత్రంగా నోటీసులను ఇచ్చి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి అవినీతికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని సర్కిల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### 28న చలో కలెక్టరేట్

# మహాధర్నాను విజయవంతం చేయండి

**గోండ్వానా ఆదివాసీ కోయ సంఘం జిల్లా అధ్యక్షుడు తలండి మధుకర్ పిలుపు**



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (27జులై ):** జివో నెం 49 తాత్కాలిక నిలుపుదల కాదు శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని గోండ్వానా ఆదివాసీ కోయ సంఘం జిల్లా అధ్యక్షుడు తలండి మధుకర్ తెలిపారు.సంఘం సభ్యులతో కలిసి పెంచికల్ పేట్ మండల కేంద్రములో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో తలండి మధుకర్ మాట్లాడుతూ కొమురం జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను, అక్కడ ఉన్నటువంటి భూమిని,గ్రామాలను, నీటిని మరియు అడవిని,మన దేవతలను, ప్రాచీన కాలం నుండి వస్తున్న మన పూర్వీకుల సమాదులను విడిచి వెళ్ళగొడుతారు.ఆ తర్వాత మన అడవిని మరియు అందులో ఉన్నటువంటి ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతారని అన్నారు.అందుకు గాను సమస్త ప్లజలమైన మనం ,ఆదివాసీ సంఘాలు,బిసి సంఘాలు, దళిత సంఘాలు,ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావుల సంఘాలు, నిరుద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, మైనారిటీ సంఘాలు,సిపిఐ,సిపిఎం పార్టీలు, జివో నెం 49 రద్దు పోరాట కమిటీ మరియు కలిసి వచ్చే రాజకీయ పార్టీలు ఈ జివో నెం 49 రద్దుకై కృషి చేయాలని,28 తేది నాడు మహాధర్నాలో పాల్గొని జివో నెం 49 రద్దుకు మద్దతు ఇవ్వాలని జిల్లా ప్రజలను కోరారు.ఈ సమావేశంలో గోండ్వానా ఆదివాసీ కోయ సంఘం సభ్యులు మడావి జనార్ధన్, శ్రీనివాస్, నర్సింగరావు, తిరుపతి, రవి,ప్రసాద్,రాజు,అంబేద్కర్ యువజన సంఘం పెంచికల్ పేట్ మండల అధ్యక్షుడు దుర్గం రమేష్, దుర్గం దేవాజి, దుర్గం వెంకటి తదితరులు పాల్గొన్నారు.

### బోనాల జాతరకు కుమ్మరులు

# ఐక్యంగా తరలి రావాలి

**తాడూరి చంద్రం,సతీష్**



**చిట్యాల జులై 26 (ప్రజాదర్బార్)** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 27న కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే కుమ్మర్ల శ్రావణ మాసం తోలి బోనాల జాతరను విజయవంతం చేయాలని శనివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం, పెద్దకాపర్తి, అరేగూడెం, చిన్నకపర్తి, ఉరుమడ్ల గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బోనాల జాతర కో కన్వీనర్ తాడూరి చంద్రం, తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి సతీష్, అరెగూడెం మాజీ సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, చిట్యాల మండల యువజన అధ్యక్షుడు పాకాల దినేష్, పెద్ద కాపర్తి, నీలకంఠం కృష్ణయ్య, నిలకంఠం లింగస్వామి, ఆరెగూడెం, ఆరూరి మత్స్యగిరి, శ్రీను, ఆరూరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

### కోటి12 లక్షల రూపాయల

# మంజూరు చేయడం పట్ల హర్షం



**నిజాంసాగర్ (జుక్కల్) జూలై 26,ప్రజాదర్బార్:** బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోటి12 లక్షలు రూపాయల నిధులు మంజూరు చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు,రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ కొంగల శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్పా,గోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మండల పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, ఉపాధ్యాక్షులు రవి పటేల్, శాంతపూర్ వెంకట్ రెడ్డి, సీతారాం పల్లి హన్మంత్ రెడ్డి, సీమ గంగారాం,బోగడ మీది సాయిలు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు అజయ్ పటేల్, నాగనాథ్ పటేల్, మన్మధ పటేల్, శివకుమార్ యువ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అన్నప్రాసన



**మునుగోడు జూలై 26(ప్రజా దర్బార్)** మునుగోడు మండలం చీకటి మామిడి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, ఆశ కార్యకర్తలు నాగమణి, సఫియా, అంగన్వాడి టీచర్ విజయ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థ

# ఎన్నికలలో సత్తా చాటుతాం

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



**మధిర జులై 26 ప్రజా దర్బార్ ప్రతినిధి** బోనకల్ ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని, రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. శనివారం మండల పరిధి లోని ముష్టికుంట్ల సీపీఐ గ్రామ స్థాయి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేసినప్పటికీ, ఇందులో కొన్ని లోపాలు ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కొంతమంది అర్హులతో పాటు మరికొంత అనర్హులకు అందజేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. పదేళ్ల కాలం తర్వాత అర్హులకు రేషన్ కార్డులు, మరి కొన్ని సంక్షేపథకాలు అందడం అభినందనీయం అయినప్పటికీ ఇందులోకి దళారుల అండతో అనర్హులు అర్హులుగా మారుతున్నారని అన్నారు. ఆసరా పెన్షన్ రూ.4 వేలు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు నెలకు రు.2500లు, ఆటో కార్మికులకు రూ.10 వేలు, భూమిలేని మహిళా వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు హామీలను ఇంకా నెరవేర్చలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ కార్యకర్తలు సిపిఐనీ బలోపేతం చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థ లలో కలిసి వచ్చే లౌకిక శక్తులతో పోటీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, ఏ ఐ కె ఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావు, డి హెచ్ పి ఎస్ నాయకులు కాకటి కరుణాకర్, మహిళ సంఘం నాయకురాలు కొంగర మధురం తదితరులు పాల్గొన్నారు.

### వర్షాల నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆర్. పాండు**



**మోమిన్ పేట జులై 26 ప్రజా దర్బార్.** భారీ వర్షాల కారణంగా మోమిన్ పేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టేకులపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆర్. పాండు తెలిపారు. శనివారం ఆయన ప్రజా దర్బార్ న్యూస్ తో మాట్లాడుతూ వరద ప్రవాహం ఉన్న కల్వర్టులు, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసం ఉండవద్దని తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను తాకవద్దన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ఎలాంటి సంఘటన జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు

ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక SUNDAY, 27 JULY 2025

### పారిశుద్ధ్య కార్మికుల

# సేవలు వెలకట్టలేనివి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జులై, 26**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో.కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు లక్ష రూపాయల సాయం



**కొత్తగూడెం జూలై 26/ ప్రజా దర్బార్:**

భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఐదు ప్రాథమిక పాఠశాలలకు చెందిన 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్ లక్ష రూపాయల విలువైన నోటు పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీని ఉచితంగా పంపిణీ చేసింది. ఈ ఔదార్య కార్యక్రమం తిప్పకుంటా, గట్టుమల్ల, బాబోజీతండా, కొత్తూరు, బట్టుతండా ప్రాథమిక పాఠశాలల్లో జరిగింది. హైదరాబాద్‌కు చెందిన టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ వస్తువులను అందించారు. గతంలో కన్‌స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో గట్టుమల్ల పంచాయతీలోని గంగమ్మ కాలనీలో రూ. 2 లక్షలతో అంగన్‌వాడీ భవనం ఏర్పాటు చేసినప్పుడు, వాలంటీర్ రూప్లా నాయక్ ఈ విద్యార్థులకు బ్యాగులు అందించాలని కోరారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

ఈ విజ్ఞప్తి మేరకు, టీం సంభవ ఫౌండేషన్ విద్యార్థులకు బ్యాగులు, నోట్సులు, స్టేషనరీ అందించడమే కాకుండా, గంగమ్మ కాలనీలోని ప్రజలకు బట్టలు కూడా పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తమ వంతు సహాయ, సహకారాలు అందించడానికి ముందుంటామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు సత్యప్రసాద్, పృథ్వి, పురుషోత్తం, దేవి పాల్గొన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా ఈ పంపిణీలో భాగస్వాములయ్యారు. ఈ చొరవ నిరుపేద గిరిజన విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, వారి భవిష్యత్తుకు భరోసానివ్వడానికి ఎంతగానో దోహదపడుతుందని స్థానికులు ప్రశంసించారు.

### ఎంజీఎం ఆసుపత్రిలో

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

**లీగల్ ఎయిడ్ క్లినిక్ లో న్యాయ సలహాలను అందజేస్తారు**

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వివి నిర్మల గీతాంబా**

**వరంగల్ ప్రజాదర్బార్ జూలై 26:**

ఎంజీఎం ఆసుపత్రికి వచ్చే మెడికల్ లీగల్ కేసుల్లో ఏవైనా సమస్యలు ఉంటే న్యాయ సలహాలను లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చుని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వివి నిర్మల గీతాంబా తెలియజేశారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోనీ డి - అడిక్షన్ సెంటర్ ఓపి విభాగంలో ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున ప్రారంభించిన న్యాయమూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ కు సంబంధించిన సలహాలను లీగల్ ఎయిడ్ క్లినిక్ లో ప్రతి శనివారం అందజేస్తారని దీనిని ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. సివిల్వి సింధుజ అందుబాటులో ఉండి అవసరమైన వారికి మెడికల్ లీగల్ కేసుల్లో న్యాయ సలహాలను అందజేస్తారని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విలువైన జీవితాలను మత్తుపదార్థాలకు బలి చేయొద్దని ఆమె యువతకు సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలు అయిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా నిపుణులు పర్యవేక్షిస్తారని మత్తు నుండి బయట పడేసే విధంగా పనిచేస్తుంటే న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం న్యాయ సలహాలను అందించే విధంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఆమెతోపాటు ఎంజీఎం ఇన్చార్జ్ సూపరింటెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, వివిధ విభాగాల హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణం ఒక భక్తి పరవశత మాసం

**శ్రావణం స్త్రీల ఆధ్యాత్మికతకు ప్రతిరూపం**





ఎల్లూరి కావ్య వేణు, మ్యాదరిపేట.



ఆధ్యాత్మికతతో రోగాలు దరిచేరవు. మల్క ప్రత్యగాత్మ వేద పండితులు ద్వారక

**దండేపల్లి, జూలై 26(ప్రజా దర్బార్) :**

శ్రావణమాసం హిందూ ధార్మిక క్యాలెండర్లో అత్యంత పవిత్రమైన మాసంగా భావించబడుతుంది. ఇది సాధారణంగా జూలై-ఆగస్టు మధ్యకాలంలో వస్తుంది. ఈ మాసానికి విశిష్టత, ఆధ్యాత్మికత, పూజా విధానాలు, పర్వదినాలు అన్నీ కలగలిపిన ఒక భక్తి పరవశత మాసంగా నిలుస్తుంది.

శ్రావణమాస విశిష్టత

శ్రవణ నక్షత్రం పౌర్ణమి నాడు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో సంచరించడంతో ఈ మాసానికి శ్రావణంఅనే పేరు వచ్చిందని వేద పండితులు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సమయం కావడంతో ప్రకృతి సౌందర్యం పరిపూర్ణంగా కనిపిస్తుంది.లక్ష్మీ నారాయణులకు ప్రీతికరమైన మాసం కావడంతో ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు విశేష ఫలితాలను ప్రసాదిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

ముఖ్యమైన వ్రతాలు పర్వదినాలు

పర్వదినం / వ్రతం

విశిష్టత శుక్రవారం వరలక్ష్మీ వ్రతం స్త్రీలు సౌభాగ్యం కోసం ఆచరిస్తారు. మంగళవారం మంగళగౌరీ వ్రతం.కొత్తగా పెళ్లైన ముత్తైదువలు చేస్తారు. పంచమి నాగ పంచమి నాగదోష నివారణకు పూజలు చేస్తారు.పౌర్ణమి రాఖీ పౌర్ణమి, హయగ్రీవ జయంతి సోదర-సోదరీ బంధానికి గుర్తుగా రాఖీలు కట్టుతారు. ఆధ్యాత్మికత, పూజా విధానాలు శ్రావణ సోమవారాల్లో ఉపవాసం చేసి రుద్రాభిషేకం చేయడం వల్ల పాపాలు కడతేరుతాయని భక్తుల విశ్వాసం. విష్ణుపూజ: శ్రవణ నక్షత్రం విష్ణువు జన్మ నక్షత్రం కావడంతో ఈ మాసంలో విష్ణుపూజకు విశేష ప్రాధాన్యత ఉంది.లక్ష్మీపూజ: శుక్రవారాల్లో లక్ష్మీదేవిని పూజించడం ద్వారా ఐశ్వర్యం, శాంతి, సంతోషం లభిస్తాయని నమ్మకం. శ్రావణం సాంస్కృతిక పరంగా ఈ మాసంలో ఆలయాల్లో సామూహిక పూజలు, కుంకుమార్చనలు, తులసి పూజలు, పుష్పార్చనలు జరుగుతాయి.

వ్రతాల మాసం అని కూడా పిలవబడే శ్రావణం, స్త్రీల ఆధ్యాత్మికతకు ప్రతిరూపంగా నిలుస్తుంది.

విష్ణుమూర్తి శివునికి పట్టుదలతో భక్తిశ్రద్ధలతో దైవ ఆరాధన ఈ మాసంలో ఎవరైతే చేస్తారో ఉపవాసం ఉంటారు వారికి ఎలాంటి అనారోగ్యాలు కలగకుండా ఉంటాయి అందుచేతనే శ్రావణంలో భక్తులు విశేషంగా పూజలు ఆలయాలను సందర్శిస్తారు. శ్రావణం... ఆధ్యాత్మికత, ఆరాధన, ప్రకృతి సౌందర్యం కలసి పరవశించే మాసం. మహిళల హృదయంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే ఇది కేవలం మాసం కాదు, తమ ఆత్మను ఆరాధన ద్వారా మలుచుకునే కాలం కూడా. శ్రావణ మాసంలో ఆలయాలతో పాటుగా మా గృహంలో మణిదీప వర్ణన, లలితా చాలీసా, వాసవి మాత పారాయణం,కుంకుమార్చన, అభిషేకాలు, అర్చనలు చేస్తామని తెలిపారు.

### కామారెడ్డిలో కిమ్స్, రోటరీ ఐఎంఏ వారి

# ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం

**ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి 26 జులై**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియం కామారెడ్డిలో రోటరీ క్లబ్, కిమ్స్, ఐఎంఏ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విచ్చేసి ఈ ఉచిత క్యాన్సర్ శిబిరం ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిశీలించి జిల్లాలో ఇలాంటి క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్,ఐఎంఏ,కిమ్స్ హాస్పటల్ వారిని అభినందించారు. పేద ప్రజల అధికంగా ఉన్న ఈ జిల్లాలో ఇలాంటి శిబిరాల వల్ల ప్రజల ఆరోగ్యానికి మంచి మేలు జరిగే అవకాశం ఉందని ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించేందుకు కృషి జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఐఔా% ప్రమీల, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ మధు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కె గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సీఈఓ డాక్టర్ యం జైపాల్ రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి సిడిపిఓ రాణి హాజరై జ్యోతి ప్రజ్వల చేశారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో కిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దాదాపు 300 మంది ఈ క్యాన్సర్ పరీక్ష చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో మొదటి సారి ఈలాంటి శిబిరం నిర్వహించడం వలన చాలా మంది నిరుపేదలకు ఉపయోగపడిందని చెప్పినారు. కిమ్స్ డాక్టర్ మధు మాట్లాడుతూ



కామారెడ్డి ఐయంఏ, రోటరీ క్లబ్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి భయానిక వ్యాధి కాదని, ప్రజలు క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడం వల్ల ముందస్తుగా క్యాన్సర్ మహమ్మారిని అరికటవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శంకర్,సెక్రటరీ సబ్బాని కృష్ణ హరి, ట్రెజరర్ వెంకట రమణ,రోటరీ సభ్యులు రాజనర్సింహ రెడ్డి , డా బాలరాజు, సుధాకర్ ,నాగభూషణం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మరిపెడలో 3.5 కోట్ల

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

**మరిపెడ ప్రజా దర్బార్ జూలై 26:-**

మరిపెడ మండలంలో శనివారం డోర్నకల్ శాసనసభ్యులు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.మరిపెడ ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన - రూ.2 కోట్లతో అభివృద్ధి వ్యయంతో చేపట్టబోయే ఈ అభివృద్ధి పనులు మరిపెడ పట్టణానికి ఒక సాంస్కృతిక, పారిశుద్ధ్య ఉద్ధరణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, పట్టణ వాసులకు విశ్రాంతి స్థలం, పర్యాటక అభివృద్ధికి ఇది ఒక మెరుగైన మోడల్ ప్రాజెక్ట్ అవుతుంది. ప్రజల సహకారంతో మరిపెడను మరింత అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తున్నాం అని తెలిపారు. మాకుల చెరువు, పురుషోత్తమాయగూడెం,ఉల్లె పెల్లి గ్రామాలలో చెక్ డాం లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి మాజీ సర్పంచి పానుగోత్ రామ్ లాల్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐల మల్లు కాంట్రాక్టర్ అఫ్జల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్ శ్రీ పాల్



రెడ్డి అల్వాల ఉపేందర్ మానుకోట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ గంధసిరి అంబరీష మే%శీ%చుఅశోక్ నల్లు శ్రీకాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు నరేష్ గంధసిరి వెంకన్న గంధసిరి వేణు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రస్తుత విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, పండ్ల వితరణ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జులై 26,ప్రజా దర్బార్:**

జిల్లా కేంద్రంలోని మార్కెట్ లైన్ ప్రభుత్వ హై స్కూల్ లో గల విద్యార్థులకు 2005-06 బ్యాచ్ గల పూర్వ విద్యార్థులు 125 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,పండ్లను అందజేశారు.

తదుపరి ప్రధానోపాధ్యాయులు జయంత్, బాలకృష్ణప్పలను సన్మానించారు.పాఠశాలలో వారి యొక్క తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.




### స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ వారిచే కంబాలపల్లి

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్ పంపిణీ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) జులై 26 (ప్రజాదర్బార్):**

అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు మరియు 1996-97 తక్షశిల పబ్లిక్ ఎస్ఎస్సి విద్యార్థులు రామసహాయం జయకర్ రెడ్డి జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యులు జి లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జి ఉప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యాయలు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భముగా పాఠశాల విద్యార్థుల కు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరిని ఆదర్శం గా.తీసుకొని ఇంకా కొంత మంది ముందుకు రావాలాన్నారు. తమ.సంస్థ ప్రభుత్వ పాఠశాల చదువే పేద పిల్లలకు సహాయం చేయడంలో తమ సంస్థ పని చేస్తుంది అన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి ఒకే డ్రెస్ కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని విద్యార్థులకు కూడా టీ షర్ట్స్ ఉండాలనే దృఢ సంకల్పంతో సాధ్యమైనంత వరకు అన్ని పాఠశాలలకు ఏకరూప టీ షర్ట్స్ ను అందజేయాలని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్ణయించుకుంది. దానిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీ షర్ట్స్ ను పంపిణీ చేశార్రు. ఈ కార్యక్రమములో తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం సోహన్ బి శ్రీనివాస్ రావు, అవునూరి రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, ఝాన్సీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్ రాధిక సువర్ణ శ్రీజ, కవిత మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లా వాసి

# భీమేష్ పూసలకు డాక్టరేట్



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై26(ప్రజాదర్బార్)**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంద్రనగర్ కు చెందిన భీమేష్ పూసల డాక్టరేట్ పొందారు. అనాటమీ అధ్యాపకుడు, గత 5 సంవత్సరాలుగా తన పీహెచ్ డి పరిశోధనలో 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువకులలో, ఎలాంటి ముందస్తు అనారోగ్య వ్యాధుల చరిత్ర లేకపోయినా ఆకస్మిక గుండె జబ్బులు మరియు మరణాల యొక్క అంతర్లీన కారణాలపై పరిశోధన సాగించి ఎఫ్ టి ఓ( ఆర్ (ఎస్ 9939609) జన్యు పరివర్తన ప్రభావం గురించి థీసిస్ ను అందినందుకు మరియు విప్లవాత్మక కారణాలను వివరించినందుకు చెన్నైలోని ప్రతిష్టాత్మక భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు పీహెచ్డీ పట్టాను అందించారు. తన పరిశోధనలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటులు ఉన్న,ఎలాంటి ముందస్తు అనారోగ్య వ్యాధుల చరిత్ర లేకపోయినా ఎఫ్ టి ఓ (ఆర్ఎస్9939609)జన్యు పరివర్తన కలిగిన వ్యక్తులు ఆకస్మిక గుండెపోటు మరణానికి గురి అవుతున్నారు. అంతేకాకుండా ఈ జన్యు పరివర్తన ఉన్న వ్యక్తులలో అధికమైన ఊబకాయం, మధుమేహం మరియు రక్తపోటును కలుగచేసి గుండెపోటుకు దారితీసి ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ఈ పరిశోధన డాక్టర్ అర్చనా రాజసుందరం, ప్రొఫెసర్ , శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, క్రోమ్ పెట్ , చెన్నై పర్యవేక్షణ మరియు మార్గనిర్దేశకత్వం లో పూర్తిచేయబడినదని డాక్టరేట్ పట్టా పొందిన భీమేష్ పూసల అన్నారు. ఈ విప్లవాత్మక పరిశోధలో వ్యక్తికరించిన విషయాలను అభినందిస్తూ, డాక్టర్ నవీన్ చంద్ర , డీన్ భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, డాక్టర్ జాన్సన్, ప్రొఫెసర్ శ్రీ లాలతంబిగా మెడికల్ కాలేజీ, డాక్టర్ సుప్రియ గారపాటి , ప్రొఫెసర్, ఎయిమ్స్ బీబీనగర్ పీహెచ్డీ పట్టాను భీమేష్ పూసలకు అందించారు.

### స్థానిక ఎన్నికల్లో బారాస పార్టీ

# అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

**బోనకొల్లూరు గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో బారాస కార్యకర్తల సమావేశం**

**ప్రజాదర్బార్ న్యూస్/బచ్చన్నపేట:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బారాస పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని మండల క్లస్టర్ ఇంచార్జ్ లు ధర్మపురి శ్రీనివాస్,ఉడుగుల నర్సింహులు,బిజ్జాల నవీన్ గుప్తా,యాకూబ్ పాషా అన్నారు.జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని బోనకొల్లూరు గ్రామంలో మండల క్లస్టర్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బారాస పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
SUNDAY, 27 JULY 2025

### టిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
## సి ఎల్ ,శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్ ప్రతినిధి జూలై 26 ప్రజా దర్బార్.**

రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి టిఆర్ఎస్ నాయకులు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఆమనగల్ టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు కార్యక్రమం మున్సిపాలిటీ నాయకులు ప త్య నాయక్ నాయక్ మైనార్టీ ఖలీల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి మహేష్ ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆమనగల్ బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు బాణసంచా పేల్చి ఆనందోత్సవాలతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు పంచిపెట్టారు ఆయన చేసిన సేవలు తలకొండపల్లి మండలంలో కార్యకర్తలకు ప్రజలకు సేవలు చేశారని ఆపదలో ఉన్నవారికి తన వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని టిఆర్ఎస్ నాయకులు ఆయనను కొనియాడారు పుష్పగుచ్చాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు పండుగ వేడుకల్లో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాజీ సర్పంచులు ఫస్త్యానాయక్ మాజీ ఎంపీటీ పంతు నాయక్ గుత్తి బాలస్వామి వెంకటేష్ శివకుమార్ పరమేష్ ఎస్సీ సెల్ వెంకటయ్య శెట్టి పెల్లి కళాకారుడు భీమయ్య రమేష్ నాగిళ్ల జగన్ దేవేందర్ రాము ముఖ్య కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యల పరిష్కారానికి
## 31న జరిగే ధర్నాను జయప్రదం చేయండి




**తల్లాడ, జులై 26 (ప్రజాదర్బార్) :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేస్తూ టియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జూన్ 31న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు, శనివారంనాడు తల్లాడ మండల కేంద్రంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ ఐ పి ఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా,సిహెచ్ రామకృష్ణ, సిహెచ్ రాఘవ,జి శ్రీను,సిహెచ్ సైదులు, నాగేశ్వరరావు, నరేష్, రాఘవ, రమణ, రామకృష్ణ,వెంకటేశ్వర్లు, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

### టీసీసీ ఆధ్వర్యంలో
## కార్గిల్ విజయోత్సవ ర్యాలీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛత్రినాక ఎసిపి సిహెచ్.చంద్రశేఖర్**

**హైదరాబాద్, జూలై 26 (ప్రజా దర్బార్) :**

కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దురాక్రమాలను తిప్పి కొట్టిన భారత సైనికుల శౌర్య పరాక్రమాలు వెలకట్టలేనివని ఛత్రినాక ఎసిపి సిహెచ్.చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఛత్రినాకలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్లో కార్గిల్ విజయ్ దివస్ మరియు ఆపరేషన్ సింధూర్ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఛత్రినాక ఇన్ స్పెక్టర్ వరప్రసాద్ శర్మ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ నగర కన్వీనర్ కోటి ధర్మతేజ లతో కలసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ కార్గిల్ విజయ్ దివస్ భారతీయ పౌరులలో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక అవకాశం గా నిలుస్తుందని అన్నారు. సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.మల్లేష్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జి.వేణుగోపాల్, ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు బి.సూర్య, సీఎం గన్షామ్ స్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పాల్గొని ప్రసంగించారు.




### అనారోగ్యంతో మాజీ ఎంపీపీ
# పిప్పిరి ఆంజనేయులు మృతి

**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి 26జులై**

కామారెడ్డి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు శుక్రవారం మధ్యాహ్నం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన భౌతిక కాయం పార్టీ కార్యకర్తలు నాయకులు సందర్శించేందుకు శనివారం నాడు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయన పార్తివ దేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంకే ముజీబుద్దిన్ శనివారం ఉదయం ఆయన స్వగృహంలో పార్తివ దేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గంప గోవర్ధన్ తో పాటు ఎంకే ముజీవుద్దిన్ ఇంకురి రామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మోహన్ రెడ్డిగేరిగంటి లక్ష్మీనారాయణ, గైని శ్రీనివాస్ గౌడ్, కుంభాల రవి యాదవ్, అరికెల ప్రభాకర్ యాదవ్, ఇతర



ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఆకస్మికంగా పాల్వంచ
# టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల తనిఖీ

**జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 26 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిలలాలోని పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకు ల పాఠశాల (టిజీఎస్ డబ్ల్యు ఆర్ఎస్) పాఠశా లను ఆకస్మికముగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం తనిఖీ చేశారు.పాఠశాల తర గతులు,వసతి గృహాలు,భోజనాల గది, మరు గుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపా యాలను నిష్ణాత్మకంగా పరిశీలించారు.అనం తరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి,భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యా ర్థులతో మమేకమై వారి అభిప్రాయాలు,ఆవ శ్యకతలు అడిగి తెలుసుకున్నారు.భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు.విద్యా ర్థుల సమాధానాలను స్వయం గా నోట్ చేసు కుంటూ, తక్షణమే సంబ ంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవస రమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు.వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభా షణ జరిపారు.విద్యా సంవత్సరానికి అనుగు ణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి,వారి



ప్రతిభను అభినందించారు.వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ,సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభు త్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగు తోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొ న్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరి యు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



### నేడు జరిగే గ్రామ పరిపాలన అధికారి,
# లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూలై 26(ప్రజాదర్బార్)**

గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 27న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహించే కేంద్రాన్ని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.

పరీక్ష కేంద్ర సందర్శనలో ఆర్డీవో వాచ్ చంద్ర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిఎండబ్ల్యుఓ రాజేశ్వరి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేమత్ అలీ లు ఉన్నారు.

### ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు
# యువతకు రాజీవ్ యువ వికాసం అందిస్తాం

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొహమ్మద్ హాజీ**

**మోమిన్ పేట జులై 26 ప్రజా దర్బార్.**

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు యువతకు రాజు యువ వికాస అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొహమ్మద్ హాజీ తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో ప్రజా దర్బార్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని లబ్ధి పొందుతున్నా రన్నారు. మోమిన్ పెట మండల కేంద్రంలో ప్రతి పేదవాడికి సొంతింటి కలని నెరవేర్చడానికి స్పీకర్ సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మానాన్ని



చేపడుతున్నా మన్నారు. ఈ ఐదేళ్లలో ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ గృహం వచ్చే విధంగా కృషి చేస్తానని.అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించే ఆలోచనతో మొదలుపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రతి ఒక్క యువతకు అందే విధంగా నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# బస్టాండులో వరినాట్లతో బిఆర్ఎస్ నాయకుల నిరసన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జూలై 26,ప్రజా దర్బార్:**

మరికల్ మండల కేంద్రంలో బస్టాండ్ అధ్వానం గా తయారవడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బస్టాండ్ ఆవరణలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు లంబాడి తిరుపతయ్య మాట్లాడుతూ మరికల్ బస్టాండ్ ఆవరణ వర్షపు నీటితో బురదమయంగా మారిందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 1.75 లక్షల నిధులు సమకూర్చిన ప్రభుత్వం మారడంతో నిధులు వెనుతిరిగాయి అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే వెంటనే బస్టాండుకు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని కోరారు.గ్రామాల నుండి వచ్చే ప్రజలకు బస్టాండ్ ఆవరణం గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య,వై కృష్ణారెడ్డి,కృష్ణయ్య, బసంత్,మతిన్, శ్రీనివాసులు, రవి,బాలకృష్ణ,రవి గౌడ్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### అంటువ్యాధులు, విష జ్వరాల భారి నుండి
# ప్రజా ఆరోగ్యాన్ని రక్షించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



**ప్రజాదర్బార్, మోతె, జూలై 26**

అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలుటైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.

ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పి.హెచ్.సి సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని గ్రామలలోవైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

### ఉచిత సేవలకు
# రుసుము వసూళ్ల..!

**ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు రూ,50 రూపాయల రుసుము వసూలు.**

**వ్యవసాయ అధికారుల తీరు పై తీవ్ర విమర్శలు.**



**కొత్తూరు, జూలై 26 (ప్రజా దర్బార్):**

గోటి చుట్టు పై రోకటి పోటు అన్న చందంగా మారింది రైతన్నల పరిస్థితి. వ్యవసాయం చేసేందుకే అప్పులు తీసుకొచ్చి పెట్టుబడులు పెడుతుంటే మరోవైపు రైతన్నలను కొత్త తరహాలో మోసాలు చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు ఈతంతు కొత్తూరు వ్యవసాయ అధికారి కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తూరు లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు వ్యవసాయ అధికారులు 50 రూపాయల రుసుము వసూలు చేయడం పట్ల మండలంలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రవేట్ వ్యక్తులకు లాగిన్ ఇచ్చి వారి చేత ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయిస్తూ రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. రైతులకు ఉచితంగా చేయాల్సిన పనులకు కూడా డబ్బులు వసూలు చేయడం నిజంగా దారుణం. మన సమాజానికి వెన్నెముక అయిన అన్నదాతలు ఇప్పటికే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి అన్యాయమైన వసూళ్లు వారిపై మరింత భారం మోపుతాయి. వాతావరణ అనిశ్చితి, మార్కెట్ ధరల హెచ్చుతగ్గులు, పెరుగుతున్న సాగు ఖర్చులు వంటి వాటితో రైతులు నిరంతరం పోరాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడం వంటి తప్పనిసరి సేవలకు కూడా డబ్బులు వసూలు చేయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఈ సేవలు వారికి ఎటువంటి రుసుము లేకుండా అందించబడాలి. ఇటువంటి అక్రమ వసూళ్లు వ్యవస్థపై రైతుల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. అవినీతికి పాల్పడే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి స్థాయిలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చూడాలి. రైతులు ఎలాంటి దోపిడీ లేకుండా, వారికి అవసరమైన మద్దతుతో పనిచేసే వాతావరణం వారికి అందించాలి. ఇదే విషయమై షాద్ నగర్ ఏడిఏ రమాదేవిని ఫోన్ లైన్లో వివరణ కోరగా ఆమె ఈ విధంగా చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను ఏఈవో లు మాత్రమే చేయాలి. ప్రైవేటు వ్యక్తులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేదు.ఈ రిజిస్ట్రేషన్ కు ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. ఉచితంగా చేయించుకోవాలి. ఒకవేళ ఎవరైనా రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే చట్టపైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఉచితంగా చేయాల్సిన వాటికి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే 8977753901 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్క రైతు తప్పకుండా చేయించుకోవాలి.

### కార్గిల్ అమరవీరుల
# త్యాగాలు మరువలేనివి

**పరిగి పట్టణంలో ఎన్.సి.సి విద్యార్థుల ర్యాలీ**

**పరిగి,జులై 26(పరిగి, ప్రజాదర్బార్)**

కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎన్ సిసి ఆఫీసర్ ఎల్ టి బస్వరాజు,హవల్దార్ నారాయణ గౌడ్, వికారాబాద్ జిల్లా యూత్ ఆఫీసర్ ఐసయ్య అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని పల్లవి డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పల్లవి కళాశాల ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
SUNDAY, 27 JULY 2025

# రామ చంద్రుడిని స్వాగతించిన చిరు జల్లులు

**రాష్ట్రంలో బీజేపీకి ఎదురులేదు.**

**తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో బీజేపీ అధ్యక్షుడు.**

**స్థానిక ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచేది బీజేపీ.**

**యువత, మహిళలు బీజేపీ వైపే ఉన్నారు**

**తిమ్మాపూర్ వద్ద ఘన స్వాగతం పలికిన స్థానిక నేతలు, కార్యకర్తలు**



**కొత్తూరు,జూలై 26 (ప్రజా దర్బార్):** తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఎలాంటి ఇబ్బందులు లేవని, పార్టీ బలంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం హైదరాబాద్ నుంచి మహబూబ్ నగర్ వెళుతున్న ఆయనకు షాద్ నగర్ నియోజకవర్గం ముఖద్వారమైనా తిమ్మాపూర్ వద్ద స్థానిక ఎంపీ డీకే అరుణ, బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ల ఆధ్వర్యంలో పార్టీ నేతలు భారీగా తరలివచ్చి ఆయనను ఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రాంచందర్ రావు, ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించక తప్పదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు, మహిళలు భారతీయ జనతా పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. జరగబోయే సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం తప్పదని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొత్తూరు మున్సిపాలిటీ సమీపంలోని పెప్పర్స్ ఫోర్ట్ రిసార్ట్స్‌లో



ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో ఆయన కార్యకర్తలతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అంతకముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు ఎంపీ డీకే అరుణను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కట్ట సుధాకర్, మహేందర్, పాపారావు, దేపల్లె అశోక్ గౌడ్, పవన్ కుమార్, వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, అమడపురంనరసింహ గౌడ్, ఎర్రవెల్లి నాగరాజు చారి,అమడపురం రణధీర్ గౌడ్, మహేందర్ రెడ్డి, అశోక్, వంశీకృష్ణ, మాల్చల మురళి, లక్ష్మీకాంత రెడ్డి, అరవింద్, ఎదిర రాజు, సీనియర్ నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**-రామచంద్రుడిని స్వాగతించిన చిరుజల్లులు.**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర రావు మహబూబ్ నగర్ జిల్లాకు మొట్టమొదటిసారిగా పర్యటనకు విచ్చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు తిమ్మాపూర్ వద్ద రామచంద్ర రావుకు ఘన స్వాగతం పలికేందుకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో తిమ్మాపూర్ వద్దకు రామచంద్ర రావు చేరుకోగానే ఆకాశం నుంచి చిరుజల్లులు కురుస్తూ ఆయనకు స్వాగతం పలికినట్టుగా ఉందని కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం.

# విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**ప్రొ. మల్లం నవీన్**

**వర్ధన్నపేట, జూలై 26 (ప్రజాదర్బార్):** వరంగల్ జిల్లా హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ మల్లం నవీన్ విద్యార్థినులు పూర్తి స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్ ఆదేశాల మేరకు శనివారం వర్ధన్నపేటలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో జీవన కౌశలాలపై నిర్వహించిన 'స్ఫూర్తి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నవీన్ మాట్లాడుతూ, సమాజంలోని మంచిని గ్రహిస్తూ తమ భవిష్యత్ జీవితానికి బలమైన పునాదులు వేసుకోవాలని, ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థులందరికీ ఇలాంటి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జీవితంలో ఏదైనా సాధించి తీరాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అనర్హులకు డబల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**9వ వార్డులో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం సరైనది కాదు**

**ఎమ్మెల్యేను అప్రతిష్ట పాలు చేస్తున్న అధికార పార్టీ నాయకులు**



**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి జులై 26.** భూపాలపల్లి పట్టణంలోని తొమ్మిదవ వార్డులో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడం సరికాదని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తాటి కంటి రవికుమార్ పేర్కొన్నారు. తొమ్మిదవ వార్డులో అసలైనటువంటి నిరుపేదలకు, ఒంటరి మహిళలకు చెందాల్సి నటు వంటి డబల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లను స్థానికంగా ఉన్నటువంటి కొందరు కాంగ్రెస్ లీడర్లు కుమ్మక్కై కార్లు , లక్షల రూపాయలు విలువ చేసే భూములు ఉన్నటువంటి వ్యక్తులకు ,ఒకే ఇంట్లో రెండు రెండు ఇండ్లు కేటాయించడం సరైనటువంటి పద్ధతి కాదని వారి పేర్కొన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను, డబల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని వారు పేర్కొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యేను అప్రతిష్టపాలు చేయడానికి కొత్త మంది ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

దీనిపై స్థానిక ఎమ్మె ల్యే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అర్హులైన వారికే ఇండ్లను కేటాయించాలని రవికుమార్ పేర్కొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**జిల్లాలో పరిశ్రమలు వ్యాపార సముదాయాలు కాలనీలు, కమ్యూనిటీలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**బ్యాంకులు, ఏటిఎంల వద్ద నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి**

**సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 26 ప్రజా దర్బార్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పరిశ్రమలు వ్యాపార సముదాయాలు కాలనీలు కమ్యూనిటీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు వలన నేరాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. సీసీ కెమెరాలను కలిగే ఉపయో గాలను నేరాలను అరికట్టే విధానాలను సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా బ్యాంకులు, ఏటిఎం ల వద్ద సీసి కెమెరాలతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కాలనీలు,కమ్యూనిటీలలోకి ప్రవేశించే డెలివరీ బాయ్స్ యొక్క వివరాలను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారిని అనుమతించాలని తెలిపారు.ఇంటి యజమానులు తమ ఇండ్లలో అద్దెకు నివసించే వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించుకొని తమ వద్ద పెట్టుకోవాలని తెలిపారు.దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఇండ్లలో విలువైన వస్తువులను ఉంచకూడదని,అదే విధంగా ఇరుగు పొరుగు వారికి,స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతో పాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# బీసీల పట్ల కాంగ్రెస్ ది కపట ప్రేమ

**శాస్త్రియతలేని సర్వేలతో కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోంది**

**బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు**

**బిజెపి రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**




**ఖమ్మం ప్రతినిధి, జూలై 26 (ప్రజాదర్బార్) :** బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న ప్రేమ కేవలం సవతిప్రేమ మాత్రమేనని, అది కపటంతో నిండినదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లా పర్యటలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని హర్షా హెూటల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. బీసీల హక్కులను తాకట్టుపెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రయోగాలు చేస్తున్న ఆలోచన అంతర్వాహినిగా సాగుతోందని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సకల జనుల సర్వేలో బీసీ జనాభా దాదాపు 55 శాతంగా ఉన్నట్టు నివేదికలు వచ్చాయని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వేలో బీసీ జనాభా తక్కువగా ఎలా నమోదవుతుందో చెప్పాలంటూ ప్రశ్నించారు. సర్వేలు నిర్వహించే యంత్రాంగం ఒకటే కాగా గణాంకాలు ఎలా మారతాయో వివరిం చాలని డిమాండ్ చేశారు. ఇది బీసీలను రాజకీయంగా అణచి వేయాలన్న కుట్రలో భాగమని ఆయన ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీ లు నష్టపోతారని చెప్పారు. 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరగదని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ధి అన్నారు. బీసీ వర్గాల్లోని వాస్తవ గణాంకాలను తక్కువచేసి, ఇతర వర్గాలను బీసీ జాబితాలో చేర్చే కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రమాదకరమైన చర్య అన్నారు. ఇటువంటి చర్యల ద్వారా బీసీల మధ్య సామాజిక విభేదాలు కలిగించే అవకాశం ఉందని, బీజేపీ పార్టీగా దీన్ని సహించబోదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే హద్దులు దాటి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ వాడుక భాషలో ప్రేమ చూపిస్తూ, ధృతరాష్ట్రుని కౌగిలికి మాదిరిగా ఉంటోందని పేర్కొన్నారు. వారి సమస్యలపై అసలైన పరిష్కారాలు చూపించకుండా, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ ప్రతాప్, తాండ్ర వినోద్ రావు, నున్న రవికుమార్, నంబూరి రామలింగేశ్వర్ రావు, విజయ రాజు పాల్గొన్నారు.



## టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి

# జిల్లా కన్వీనర్‌గా న్యాయవాది హనుమంతు

**నియామకపత్రాన్ని అందజేసిన టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై26(ప్రజాదర్బార్)** వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన భ్యాగారి హనుమంతు టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా హ్యూమన్‌రైట్స్ మరియు ఆర్టీఐ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్‌లను న్యాయవాది హనుమంతు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. యువ న్యాయవాది హనుమంతుకు టీపీసీసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. టీపీసీసీ లీగల్‌సెల్ కోసం కృషిచేస్తూ మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షింస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ దేవగౌడ్, టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ కుర్మ నరేందర్ పాల్గొన్నారు. హన్మంత్ మాట్లాడుతూ...తనకు భాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని, రంగారెడ్డి జిల్లా టీపీసీసీ లీగల్‌సెల్‌లో నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్యగౌడ్‌కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. పెద్దలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహిస్తానని, టీపీసీసీ లీగల్‌సెల్‌కు తన వంతు సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.



## ఎరువులను దారి మళ్లిస్తే

# కఠిన చర్యలు

**కలెక్టర్**

**సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకే వాడాలి - కలెక్టర్**

**చిట్యాల పిఎసిఎస్ గోడౌన్, వెలిమినేడు యాడ్ బ్లూ, డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్ లను తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పీ**



**చిట్యాల జులై 26 (ప్రజాదర్బార్)** సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ లు హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నల్గొండ జిల్లా, హైదరాబాద్-విజయవాడ రహదారిపై వెలిమినేడ్ వద్ద ఉన్న యాడ్ బ్లూ, డి ఇ ఎఫ్ సేల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ డిఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేసి మాట్లాడారు.సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని,అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలని



అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని, ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటిపై పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా, సబ్సిడీ యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా



ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, ఆర్ఐ జానీ షరీఫ్ తదితరులు ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో

# పాడి గేదె మృతి

**యాదాద్రి(తుర్కపల్లి)జులై 26(ప్రజాదర్బార్)** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతిచెందిన బాధాకర ఘటన శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు బిచ్చాల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా తన పాడి గేదెలను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన గల ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఉన్న పచ్చిక గడ్డిని మేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయాడు. రోజుకు సుమారు 6 లీటర్ల పాలు ఇచ్చే లక్ష రూపాయల విలువగల పాడిగేదే మృతిచెందడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిన్నదని ప్రభుత్వం, అధికారులు, పాలకులు తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

నిత్యం కురుస్తున్న వర్షాలకు రైతులు జాగ్రత్తలు వహించాలని, ముఖ్యంగా కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ వద్ద రక్షణ కోసం తగు ఏర్పాట్లు కూడా చేయాలని అడ్వకేట్ పడాల శ్రీనివాస్, స్థానిక ప్రజలు, అధికారులను కోరుతున్నారు.



ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక SUNDAY, 27 JULY 2025

భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ,

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్



**జగిత్యాల జులై 26 (ప్రజా దర్బార్)**

లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచార%శీ% కు గురైన బాధితులకు న్యాయ, వైద్య, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు శనివారం రోజున జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో భరోసా సెంటర్ యొక్క పని తీరు మరయు బాదిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు, మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలనుఅడిగితెలుసుకున్నారు. పోక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారులతో కో-ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు. ఈ సమీక్ష సమావేశం లో %జజూ% ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ అనూష ,లీగల్ అడ్వయిజర్ మౌనిక, భరోసా సిబ్బంది సుజాత ,ప్రతిబా, సునీత, లక్ష్మీ పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు
## లయన్స్ క్లబ్ ఘన సన్మానం



**సుల్తానాబాద్, జులై 26 (ప్రజా దర్బార్):**

సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఐపీఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్రాంత మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ దళాలను ఓడించి, పరుగులు పెట్టించి కార్గిల్ లోని ఎత్తైన స్థావరాలను తిరిగి స్వాధీనం చేసుకున్న భారత సైన్యం యొక్క అసమాన ధైర్యాన్ని, త్యాగానికి గుర్తుగా ప్రతి ఏటా జూలై 26వ తేదీని "కార్గిల్ విజయ్ దివస్" గా జరుపుకుంటారని తెలిపారు. దేశ రక్షణ కొరకు అహర్నిశలు, అంకిత భావంతో కృషి చేస్తున్న వీర సైనికులకు సంఘీభావం తెలుపుతూ విశ్రాంత మాజీ సైనికులు జూపల్లి దామోదర్ రావు, వేములవాడ నారాయణ, పిట్టల వెంకటస్వామి, గుర్రం సదానందం గౌడ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ సైనికులు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు సంతోషిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కన్న రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## కళాశాల పాత బిల్డింగ్
## కూల్చివేయాలని నిరసన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జూలై 26,ప్రజా దర్బార్:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత బిల్డింగును కుల్చివేయాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. శనివారం పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సెంటర్ చౌక్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా జూనియర్ కళాశాల పాత బిల్డింగ్ లోనే కొనసాగుతున్నది. బిల్డింగ్ చివరి దశరకు చేరడంతో పెంచులు ఊడిపోతున్నాయి అన్నారు. గత ప్రభుత్వంలో మూడు సంవత్సరాల కింద కొత్త బిల్డింగ్ నిర్మాణం చేశారు. కానీ ఇప్పటికీ పాత బిల్డింగ్ లోనే కొనసాగిస్తున్నారన్నారు. పాత బిల్డింగ్ కుల్చివేయడానికి గత ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయడం చేయడంతో నిధులు కూడా విడుదల చేశారన్నారు. అకాల వర్షాల పడుతున్న కారణంగా పై పెచ్చులు ఊడిపోవడం,గోడ దిమ్మెలు విద్యార్థులపై కడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి పాత బిల్డింగ్ కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మహేష్,నాయకులు నందిని, సురేష్,కళాశాల అధ్యక్షులు దత్తు,కార్యదర్శి స్వప్న, పిడిఎస్యు నాయకులు సుధాకర్, వెంకటేష్,వైశాలి, నవీన, భానుప్రియ, రాజేష్, హేమలత, అనిత, తార, ప్రశాంత్, అరుణ్,లింగేష్, మహేష్,అనిల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్,

# సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ,

మోడల్ స్కూల్‌లను అకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (నెల్లికుదురు) జులై 26 (ప్రజాదర్బార్):**

హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ల పై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు, శనివారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆయన ఆదేశించారు. కేజీబీవీ,తెలంగాణ మోడల్ స్కూల్లలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని, సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, ఆరోగ్య, మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంబంధిత విద్యా సంస్థల సిబ్బంది ఉన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# పాడి కౌశిక్ రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

ఎస్సీ సెల్ పార్లమెంటు సభ్యులు

సోమారావు రవి

**మోమిన్ పేట జులై 26 ప్రజా దర్బార్.**

సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్టీ కవితలు చర్య తీసుకోవాలని ఎస్ఎస్ఎల్ పార్లమెంట్ ఇన్చార్జి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోమారపు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ప్రజా దర్బార్ న్యూస్ తో మాట్లాడుతూ ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వ్యాకలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన చెట్టరీత్యా చర్య తీసుకోవాలని నిరాధారమైన వ్యాఖ్యలు చేసి ముఖ్యమంత్రి యొక్క పరువు ప్రతిష్టలను భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచి కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసేటటువంటి వ్యక్తి అని తన నియోజకవర్గ ప్రజలకు చెల్లిని చెక్కులిచ్చి మోసం చేసిన వ్యక్తి అని ఆగ్రహం వ్యక్తి



అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మోసగాడు కల్వకుంట కుటుంబానికి శాకిరి చేస్తు కేసీఆర్ కేటీఆర్ మెప్పు కోసము గౌరవ ముఖ్యమంత్రి పైన అనుచిత వ్యాకలు చేసిన కౌశిక్ రెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి పోలీస్ వారికి విన్నవిస్తూన్నమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇలాంటి మాటలు మరొకసారి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన అడ్డుకుంటాం అని ఆయన హెచ్చరించారు.

# అసత్య ప్రచారాలు మానుకోవాలి

ఊట్కూరి వేమన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**దేవరకొండ (కొండ మల్లేపల్లి), జూలై 26, (ప్రజాదర్బార్):**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న సామాగ్రి, ఫర్నిచర్, ఏసీలు కుర్చీలు, సోఫా సెట్ ఎత్తుకొని పోయారనీ వారు తెలిపారు. ఈ విషయం అనేక పత్రికలలో ప్రచురణ అయ్యిందని, క్యాంపు కార్యాలయంలో సామాగ్రి తీసుకోపోవడం తోనే పునరుద్ధరణ (మరమ్మతులు) చేయించారని వారు తెలిపారు. ఇది ఎమ్మెల్యే వ్యక్తిగత ఇల్లు కాదని, క్యాంపు కార్యాలయంలో వసతులు ఏర్పాటు చేయడం కూడా తప్పేనా అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు దేవరకొండలో సొంత ఇల్లు కలదు అని యూట్యూబ్ ఛానల్ లో వచ్చిన వార్త అవాస్తవమని, ఏక్కడ ఇల్లు ఉందో చూపెట్టాలనీ వారు సవాల్ విసిరారు. అలాగే గతంలో అక్కడ నిర్మాణాల్లో పలు లోపాలు ఉండడం వల్ల మరమ్మతులు చేయడం జరిగిందని, దీనిపై బీఆర్ఎస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడం తగదు అని వారు అన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో వర్షం వస్తే ఉండలేని పరిస్థితిలో ఉందని వారు తెలిపారు. దొంగతనాలు చేసిన వాళ్లు కూడా మాట్లాడడం విడ్డూరమని వారు అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ పై సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శుల

# మూకుమ్మడి నిరసన

పెద్దతండా పంచాయతీ

సెక్రెటరీ సస్పెన్షన్ ఎత్తివేయాలి

కలెక్టరేట్ వద్ద

నిరసన తెలిపిన కార్యదర్శులు

**నల్లగొండ జులై 26 ప్రజాదర్బార్**

నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 750 మంది పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. గుండ్ల పల్లి మండలం,పెద్ద తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి తాజుద్దీన్‌ను ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారం లో కలెక్టర్ సస్పెన్షన్ చేశారనీ వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ముకుమ్మడిగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మమ్మల్ని అగౌరవ పరుస్తున్నారని, మేము చేయలేని విధులను కూడా మాకు అప్పజెప్పి అరిగోస పెడుతున్నారని, అలాగే ప్రతి దానికి షోకాజ్ నోటీసులు ఇస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. తప్పు చేసింది పై స్థాయి అధికారులు, కానీ శిక్ష మాకు పడుతుం దన్నారు. అలాగే దాదాపు 26 నెల నుండి పెండింగ్ లో ఉన్న కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోకపోతే విధులకు హాజరు కాము అని తెలిపారు. ఆసరా పెన్షన్ యాప్ శిక్షణ తరగతులను కూడా మూకుమ్మడిగా అందరూ బహిష్కరించి కలెక్టర్ కార్యాలయం కి రావడం జరిగిందనీ ఇందిరమ్మ ఇండ్ల విషయం లో మా పంచాయతీ కార్యదర్శులకు సంబంధం లేదు అయినా కానీ లబ్ధిదారుల ఎంపిక నుండి నేటి వరకు మాకు సంబంధం లేదు 18 నెలలు గా మేము గ్రామాలను భుజాల మీద వేసుకొని కష్టపడుతున్నామని మమ్మల్ని బలి పశువులను చేయొద్దని వాపోయారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

**యాదాద్రి(తుర్కపల్లి)జులై 26(ప్రజాదర్బార్)**

ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేసి, పేదల పక్షాన నిలబడే పార్టీ సీపీఐ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని నిలబెట్టుకొని 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభలు ఈనెల 29వ తేదీన వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే ఈ మహాసభలు జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు తీర్మానాలు చేసి కార్యాచరణ రూపొందించుకొని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిలివెర్ దుర్గయ్య కాశ బోయిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్ శ్రీ హనుమాన్ దేవాలయంలో

## యోగా బృందం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్ చెరు, జులై 26, (ప్రజాదర్బార్):**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో యోగా బృందం అన్న పసాద వితరణ



నిర్వహించారు. శ్రావణ శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు పాటు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కుమార్ యాదవ్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి, కావేటి మల్లికార్జున్, అప్పా యాదవ్,యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత
## ఆలయంలో లక్ష పుష్పార్చన

**కోరుట్ల జూలై 26: శనివారం (ప్రజా దర్బార్)**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచతిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమ్తైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం. ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు. అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
SUNDAY, 27 JULY 2025

## చదువుతూనే సమాజంలో గుర్తింపు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నార్కట్పల్లి జ్యోతి బాపులే కళాశాలను సందర్శించిన కలెక్టర్ ఎస్పీ**



**నార్కట్ పల్లి జులై 26 (ప్రజాదర్బార్)**

జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవా లని చదువుతూనే సమాజంలో గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అన్నారు. చదువుతోపాటు క్రీడలు,స్విమ్మింగ్ రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపిఎస్ తో కలిసి నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతోపాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతేకాక రన్నింగ్



స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని, అప్పుడే సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని , అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు




ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని చేయడం, లక్ష్యసాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డు వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెండాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. ఉన్నతంగా చదువుకునేందుకు జిల్లా యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎస్ఐ క్రాంతి కుమార్, ఆర్ ఐ తరుణ్ తదితరులు ఉన్నారు.

## గర్భిణీలకు ప్రోటీన్ పౌడర్ పండ్ల పంపిణీ

**రోటరీక్లబ్ వరంగల్ సెంట్రల్ 3150 ఆధ్వర్యంలో వరంగల్ సికేఎం హాస్పిటల్ నందు ప్రోటీన్ పౌడర్ , పండ్ల పంపిణీ**

**వరంగల్ ప్రజాదర్బార్ జూలై 26:**

రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరు గణేష్ సెక్రటరీ పొన్న హరినాథ్ కోశాధికారి బండారు కుమారస్వామి సభ్యులు సికేఎం ఆసుపత్రి ఆర్ ఎం ఓ మురళి ఆధ్వర్యంలో పౌష్టికాహారం లోపంతో ఉన్న వందల మంది గర్భిణీ స్త్రీలకు, చస్త్రచికిత్స చేసుకున్న మహిళలకు ఉచితంగా ప్రోటీన్ పౌడర్ పండ్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఆసుపత్రి ఆవరణలో చేపట్టినారు. రోటరీ క్లబ్ సర్వీస్ లో భాగంగా అడిగిన వెంటనే 180 లీటర్ల ఐదు డస్ట్ బీన్స్ హాస్పిటల్ లో పరిశుభ్రత లో భాగంగా ఓపి ఆవరణలో ఏర్పాటు చేసినారు.రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షులకు సేవ సంస్థ సభ్యులకు ఆర్ఎంఓ మురళి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ 3150 స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆర్టిఎన్ బేతి అశోక్ బాబు,జూలూరి కృష్ణమూర్తి ,పోరండ్ల రత్నాకర్ ,మొగిలి చంద్రమౌళి, కిరణ్ కుమార్ ,కోడం రాజేందర్ ,రమేష్ , చీర తిలక్ ,సతీష్ కుమార్ ,డ్యూటీ డాక్టర్లు ,సిబ్బంది ,పోలీసు వారు ,మెడికల్ షాప్ యజమాని యాదగిరి ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## భారీ వర్షాలు కురుస్తున్నందుకు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలి**

**అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రధాన కేంద్రాలలోనే అందుబాటులో ఉండాలి**

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయాలి**

**ప్రజల అత్యవసర సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి**

**సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**



(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ. డి. జానకి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్, మత్స్య, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, ఆపద మిత్ర వాలంటీర్ల తో సమీక్షా సమావేశం నిర్వహించి వర్షాకాలంలో విపత్తులు సంభవించకుండా ముందు జాగ్రత్త ప్రణాళిక, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యవసాయ పంటలకు ఎరువుల లభ్యత, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి ఆదేశాలు జారీచేశారని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను అనుసరించి భారీ వర్షాలు కురిసిన ఎలాంటి విపత్తు, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు వరద నీరు చేరే ప్రాంతాలు గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా సిద్ధంగా ఉండాలని తెలిపారు. మ్యాన్ హెూల్స్ ఉంటే మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మురికి కాలువలను శుభ్రం చేయాలని సూచించారు. నీటిపారుదల శాఖ ప్రాజెక్టులు, చెరువులు నీటిమట్టం క్రమంగా మానిటర్ చేయాలని, పూర్తి నీటిమట్టంతో నిండిన చెరువులు తెగి గండి పడే ప్రమాదం ఉందని, చెరువు కట్ట బలహీనపడి గండి పడితే తగు మెటీరియల్ తో సిద్ధంగా ఉండాలని అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు చెరువులలో, ప్రాజెక్టులలో చేపల వేటకు వెళ్లకుండా, గ్రామస్తులకు, ప్రజలకు, మత్స్యకారులకు అవగాహన కలిగించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో క్యాజువలను రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ అధికారులు తనిఖీ చేయాలని తెలిపారు. పోలీసు, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల సమన్వయంతో క్యాజువేలపై వర్షపు నీరు పొంగి ప్రవహించినప్పుడు వేరే మార్గాలను గుర్తించి ట్రాఫిక్ మళ్లించే ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ షాక్ వలన మెరుపులు, ఉరుములు పడి చెట్లు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని,ఇలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. ఆడియో ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లలో ఆడియో ప్లే చేసి అవగాహన కలిగించాలని తెలిపారు. తాగునీరు కలిసితం కాకుండా సురక్షిత నీరు సరఫరా చేయాలని సూచించారు. ఖాళీ ప్రదేశాలలో నీరు నిలవకుండా తొలగించాలని, నీరు నిలువతో దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని అన్నారు. పరిశుభ్రత చర్యలు, వైద్య ఆరోగ్యశాఖ అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన కిట్లు సిద్ధంగా ఉండాలని తెలిపారు. విపత్తు జరిగిన అగ్నిమాపక శాఖ 20 మంది శిక్షణ పొందిన సిబ్బంది అవసరమైన పరికరాలు, పడవలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఉమ్మడి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ టీం కు చెందిన 100 మంది కూడా తమ సేవలు అందిస్తారని తెలిపారు. ఆపదమిత్ర వాలంటీర్ల సేవలు కూడా గ్రామాలలో వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియా లో వచ్చే వార్తలు పోలీస్ శాఖ మానిటర్ చేయాలని సూచించారు. నిరంతర వర్షాల కారణంగా శిథిలమైన భవనాలు కూలే ప్రమాదం ఉన్న కారణంగా అలాంటి భవనాలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వర్షాలు, ఇతరత్రా అత్యవసర సమస్యలపై ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల సిబ్బందిని నియమించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నెంబర్ విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. వానాకాలంలో పంట సాగు, ఎరువులు లభ్యతపై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. యూరియా పంట సాగుకు మాత్రమే వినియోగించుకోవాలని పరిశ్రమలకు ఇతర అవసరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున తగు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టించకుండా ఎరువుల స్టాక్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షించారు. జిల్లాలో ఆరు మండలాల్లో పంపిణీ పూర్తి చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారి వివరించారు. అన్ని మండలాలలో ప్రజాప్రతినిధులను సంప్రదించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కొత్త రేషన్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24%ఇ%7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలపై మీడియా ద్వారా అవగాహన కలిగించినట్లు తెలిపారు. మాజీ సైనికులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆపదమిత్ర వాలంటీర్లుగా 100 మందికి విపత్తులు సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్యనికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వాతావరణ శాఖ బులెటిన్లు, సూచనలు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ.డి. జానకి మాట్లాడుతూ పోలీసు శాఖ, మున్సిపల్, ఇతర శాఖల సమన్వయంతో అప్రమత్తంగా ఉందని అన్నారు.

వర్షాల వలన ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బంది ప్రాంతాలలో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, యువర్ సాయి శాఖ అధికారి వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .కే. కృష్ణ, ఆర్డీవో నవీన్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్.మధుసూదన్, మత్స్యశాఖ అధికారి రాధా రోహిణి, అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వల్ల కలుగు

# దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**శనివారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో డ్రగ్స్ నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**



(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

జిల్లాలో మాదకద్రవేల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ.డి. జానకి తో కలిసి, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో నార్కోటిక్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్థులపై గట్టి నిగా పైన ఉంచాలని అన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలో మాదగా ద్రవ్యాలపై ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించి ఎటువంటి డ్రగ్స్ వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. పాఠశాలల వద్ద చాక్లెట్ రూపంలో డ్రగ్స్ తరఫున చేసే ప్రమాదం ఉందని, ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ, పాఠశాల యాజమాన్యాలు నిఘా, పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారా.. లేదా అని వారి కదలికలను గమనించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్లు ఉన్నట్లయితే అధికారులకు తెలియజేయాలని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ తమ తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతినెల వాటిని తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ.డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరినా బేగం, ఎక్ సైజ్ సహాయ సూపరింటెండెంట్ ఎల్. నరసింహారెడ్డి, వివిధ విద్యాసంస్థలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# "ప్రజా దర్బార్" వార్త కథనానికి స్పందన

**జెసిబితో వ్యర్థాలను తొలగించిన ప్రత్యేక అధికారి**

**ప్రజా దర్బార్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్పీ పల్లి గ్రామస్తులు**

**కొత్తూరు జూలై 26 (ప్రజా దర్బార్)**

వ్యర్థాలతో అనర్థాలు జరిగిన పట్టించుకోరా.? అనే కథనం "ప్రజా దర్బార్" దినపత్రికలో ఈనెల 24న ప్రచురితం కాగా ప్రత్యేక అధికారి గోపాల్ స్పందించారు. కొత్తూరు మండలంలోని ఎస్బి పల్లి గ్రామ శివారులో గత కొన్ని రోజులుగా వ్యర్థాలు వేయడంతో పరిశుభ్రం లోపించి గ్రామస్తులు జ్వరాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని ప్రజా దర్బార్




దినపత్రిక ప్రచరితం చేయడంతో ప్రత్యేక అధికారి గోపాల్ వెంటనే స్పందించి జెసిబి ల ద్వారా వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు వెలుగులోకి తీసుకొస్తున్న ప్రజా దర్బార్ దినపత్రికకు ఎస్పీ పల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నాళ్లీ అవస్థలు..?

**అడుగడుగునా గుంతలు.. వాహనదారులకు తప్పని ఇబ్బందులు**

**ఎమ్మెల్యేసారూ ఈరోడ్డున ప్రయాణించండి అనే విమర్శలు**

**రోడ్డు పనులు పూర్తి చేయాలని రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు**



**జూలూరుపాడు (ప్రజాదర్బార్) జులై 26:**

జూలూరుపాడు మండలకేంద్రంనుండి పాపకొల్లు వెళ్లే రహదారి మీద ప్రయాణం దుర్భరం. వర్షం వస్తే ఇక చెప్పననవసరంలేదు. ఈ రోడ్డు మీద వర్షం వస్తే ప్రమాదాలు జరుగుతున్నాయి. పాపకొల్లు, అన్నారపాడు, వెనక తండా పరిసర ప్రాంతాల సుమారు 20గ్రామాల ప్రజలు నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డు. మధ్యలో మూడు నాలుగు అడుగుల గుంతలు పడి. వర్షం వస్తే గుంతలు నీటితో నిండిపోతుంది. వాహనదారులు గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారని సమీప గ్రామస్తులు తెలిపారు.

**- ఏడు నెలలుగా పూర్తికాని రోడ్డు నిర్మాణం పనులు..!**

జూలూరుపాడు పాపకొల్లు ఆర్ అండ్ బీ. బీటీ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపో యాయి. ఏడునెలల క్రితం ప్రారంభమైన డబుల్ రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. విస్తరణ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ గ్రావెల్ పోసి వదిలే యడంతో వానకు రోడ్డంతా అస్తవ్యస్తంగా మారడంతో వాహనాల



రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడటం తో ద్విచక్ర వాహనాలు, ప్రయాణికులతో వెళ్లే ఆటోలు, కార్లు, ట్రాలీలు ప్రమాదాల బారినపడుతున్నాయి. పాపకొల్లు డబుల్ రోడ్డు విస్తరణ పనులు జూన్ నెల నాటికి పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. పనులు ఆగిపోవడంతో జడలచింత గ్రామంలో వర్షపునీరంతా ఇళ్లలోకి చేరుతుండగా జూలూరుపాడు కోయకాలనీలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 20 గ్రామాల ప్రజలు బురద మయంగా మారిన రోడ్డుపై రాకపోకలు సాగించలేక అష్టకష్టాలు పడుతున్నారు.

**- రోడ్డు పనులు పూర్తి చేయాలని రోడ్డుపై బైటయించిన గ్రామస్తులు..!!**

అధికారులు, నాయకులు ప్రజా ప్రతినిధులు ఒక్క సారి ఈరోడ్డుపై ప్రయాణించండి మా బాధలు తెలుస్తాయంటూ జడలచింత గ్రామస్తులు ఆవేదనతో శనివారం రోడ్డుపై బైఠాయించి వైరా ఎమ్మెల్యే ఈ రోడ్డుపై ప్రయాణించాలంటూ నినాదాలు చేపట్టినారు తక్షణమే రోడ్డు పనులు నిర్మాణం చేపట్టకపోతే అతి త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన చేపడతామణి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పట్టించుకోవటం లేదు దీనిపై ప్రభుత్వం గానీ ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆలోచించి త్వరగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిరసన చేపట్టారు. ఇట్టి విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చరవాణి ద్వారా గ్రామస్తులతో మాట్లాడి రోడ్డు పనులు పూర్తి చేపిస్తాను అని హామీ ఇచ్చినారు. జడల చింత గ్రామస్తులు రోడ్డుపై నిరసన చేపట్టిన విషయం తెలుసుకున్న జూలూరుపాడు పోలీస్ సిబ్బంది హుటాహుటిన జడలచింత గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేసినారు. ఈ కార్యక్రమంలో జడల చింత గ్రామ ప్రజలు నాయకులు, మహిళలు ధర్నాలో పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని

# దర్శించుకున్న భక్తులు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 26 (ప్రజా దర్బార్):**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలోబీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. సమీపంలోని పవిత్ర కృష్ణా నదిలో స్నానమాచరించి శివాలయం, శ్రీరామాలయం, సరస్వతి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామన్ గౌడ్, అర్చకులు మారుతి, వాల్మీకి పూజారులు భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గద్వాల, పెబ్బేరు, కర్నూలు, వనపర్తి తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com